తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

15 జూలై 2024

సంపుటి : 02

సంచిక : 42

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## సుప్రీం కోర్టును ఆశ్రయించిన కేసీఆర్

**తరంగాలు -హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలని మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆదివారం ఈమేరకు కేసీఆర్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలని గతంలో కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సోమవారం సీజేఐ చంద్రచూడ్ ధర్మాసనం విచారణ

-మిగతా 2 లో




## డీఎస్సీ రద్దు కుదరదు

- ఆరువేల పోస్టులతో మరో డీఎస్సీ
- జాబ్ క్యాలెండర్ విడుదలకు కసరత్తు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**తరంగాలు -హైదరాబాద్**

డీఎస్సీ పరీక్షలకు అన్నీ సిద్ధం చేశామనీ, రద్దు చేయడం కుదరదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కొంతమంది ఆ పరీక్ష వాయిదా వేయాలంటూ ఆందోళన చేయడం తగదన్నారు. దీనివల్ల అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 18 నుంచి ఆగస్టు 5 లోపు డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఆరువేల పోస్టులతో మరో డీఎస్సీ త్వరలోనే నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు. దీంతోపాటు జాబ్ క్యాలెండర్ విడుదలకు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు వేల పోస్టులతో నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించకపోవడంతో తమ ప్రభుత్వం రాగానే 11వేలకు పైగా పోస్టులతో మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చామని గుర్తు చేశారు. 16వేల టీచర్ పోస్టులుఖాళీగా ఉన్నట్టు గుర్తించామనీ, 19,718 టీచర్ల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టామని వివరించారు. ఇప్పటికే రెండున్నర లక్షలకు పైగా అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని వివరించారు. మొత్తం 2లక్షల 79వేలమంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పదేండ్లు డీఎస్సీని ఎందుకు నిర్వహించలేదని

-మిగతా 2 లో



## పింఛన్ రికవరీలు ఆపండి..

-సీఎస్ ఉత్తర్వులు

-హైదరాబాద్

డబుల్ పెన్షన్లు తీసుకుం టున్న వారి నుంచి పింఛన్ రికవరీలు నిలుపుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చించి, విధివిధానాలు ఖరారు చేశాక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సంక్షేమ పథకాల్లో అనర్హులు లబ్ది పొందినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందనీ, అర్హులు మాత్రమే లబ్దిపొందేలా త్వరలోనే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేస్తామని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అప్పటి వరకు ఎవరికీ రికవరీ నోటీసులు

-మిగతా 2 లో

# కులవృత్తులకు ప్రోత్సాహం




- గీత కార్మికుల భద్రతకు కాటమయ్య రక్షణ కవచం
- తాటి, ఈత వనాలు పెంచేందుకు ప్రణాళికలు
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వేగవంతం చేస్తాం
- స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు
- ప్రపంచ పర్యాటక కేంద్రంగా రంగారెడ్డి జిల్లా
- హయత్‌నగర్ వరకు మెట్రో
- ఓడిపోయి ఫామ్‌హౌజ్‌లో ఉన్నవారు రాష్ట్రానికి చేసిందేమీ లేదు :
- 'కాటమయ్య రక్షణ కవచం' పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**తరంగాలు - రంగారెడ్డి**

ప్రాంతీయ ప్రతినిధి 'గౌడన్నల కులవృత్తిని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. కులవృత్తులపై ఆధారపడిన సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నా.. మీ పిల్లలను ఉన్నత చదువులు చదివించండి.. వాళ్లను ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దండి. రాష్ట్ర పునర్నిర్మాణంలో వారు భాగస్వాములు కావాలి. చట్టాలు రూపొందించే స్థాయికి మీ పిల్లలు ఎదగాలి. బలహీన వర్గాలు పాలకులుగా మారాలంటే చదువే ఏకైక మార్గం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గీత కార్మికుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం 'కాటమయ్య రక్షణ కవచం'

-మిగతా 2 లో



## ట్రంప్‌పై హత్యాయత్నం

- గాయాలతో బయటపడిన మాజీ అధ్యక్షులు
- ఎన్నికల ప్రచారంలో కాల్పులు
- దుండగుడ్ని మట్టుపెట్టిన సీక్రెట్ సర్వీస్ హంతకుడు థామస్ మాథ్యూ క్రూక్స్‌గా గుర్తింపు
- ముమ్మరంగా దర్యాప్తు
- ఘటనపై అంతర్జాతీయ సమాజం దిగ్భ్రాంతి ఖండించిన మోడీ, రాహుల్

**వాషింగ్టన్**

అమెరికా మాజీ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ (78)పై హత్యాయత్నం జరిగింది. ఈ ఘటనలో గాయపడిన ట్రంప్ సురక్షితంగా బయటపడ్డారు. అమెరికా కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 6.15 గంటలకు పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ట్రంప్ ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తుండగా దండగుడు ఆయనపై కాల్పులు జరిపాడు. అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ట్రంప్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. కాల్పుల ఘటనలో గాయపడిన ట్రంప్ ముఖంపై రక్తం కారడం కన్పించింది. కాల్పులకు తెగబడిన దుండగుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు మట్టుపెట్టారు. అతనిని పెన్సిల్వేనియాలోని బెథెల్ పార్క్‌కు చెందిన 20 సంవత్సరాల థామస్ మాథ్యూ క్రూక్స్‌గా గుర్తించారు. ఘటనా స్థలం నుండి

-మిగతా 2 లో

# పర్యాటకంపై సర్కార్ దృష్టి

- టూరిస్ట్ స్పాట్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- చారిత్రక, అధ్యాత్మిక, పురావస్తు ప్రాంతాల గుర్తింపు
- కృష్ణ, గోదావరి పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- ఏకో టూరిజంపై మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో కమిటీ
- డొమెస్టిక్, నాన్ డొమెస్టిక్ టూరిస్టులకు ప్రత్యేక ప్యాకేజీలు
- త్వరలో ప్రణాళిక విడుదల చేయనున్న పర్యాటకశాఖ



**తరంగాలు -హైదరాబాద్**

తెలంగాణ అంటేనే హైదరాబాద్ హైదరాబాద్ అంటేనే తెలంగాణ అనేటంతగా అన్ని రంగాల్లో ప్రాచుర్యం పొందిన నగరం.దేశ, విదేశీ పర్యాటకులకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఈ నగరాన్ని టూరిస్ట్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నగరంలోని చార్మినార్, గోల్కొండ, సాలార్‌జంగ్ మ్యూజియం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం, అమరవీరుల స్థూపంతో పాటు అనేక అధ్యాతిక, చారిత్రక ప్రాంతాలను కలుపుతూ టూరిస్ట్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే మూసీని లండన్‌లోని థేమ్స్ నదీ తీరం తరహాలో రూ. 70 వేల కోట్లతో అభివృద్ధి చేసేందుకు పలు కంపెనీలతో ఇప్పటికే ఒప్పందం కుదిరింది. భవిష్యత్‌లో నగరంలో మరిన్నీ టూరిస్ట్ ప్రాంతాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేసేందుకు పర్యాటక శాఖ కసరత్తు చేస్తున్నది.

**అధ్యాత్మిక టూరిజం** రాష్ట్రంలో అధ్యాత్మిక ప్రాంతాలకు కొదవ లేదు. యాదాద్రి లక్ష్మనర్సింహ స్వామి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి

-మిగతా 2 లో



## నా గుండె సిద్దిపేట అని కొట్టుకుంటుంది

- టెన్త్ ఫలితాలు గర్వకారణం
- భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానం సాధించాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**తరంగాలు -సిద్దిపేట**

మిమ్మల్ని కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల రుణం తీర్చుకునే అవకాశం ఇదని, పదవ తరగతి ఫలితాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో

-మిగతా 2 లో

# సుప్రీం కోర్టును ఆశ్రయించిన కేసీఆర్

(మొదటి తరువాయి)

చేపట్టనుంది. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం అంశాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కమిషన్ కేసీఆర్‌కు రెండు సార్లు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో కేసీఆర్ పాత్రపై కమిషన్ వివరణ కోరింది. తనను విచారణకు పిలవకూడదంటూ కేసీఆర్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# పింఛన్ రికవరీలు ఆపండి..

(మొదటి తరువాయి)

ఇవ్వొద్దని ఆదేశించారు. డబుల్ పిం ఛన్‌లు తీసుకుంటున్న 1,826 మందికి ప్రభుత్వం రికవరీ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కే తారకరామారావు 'ఎక్స్' వేదికగా తప్పుపట్టారు. వృద్ధులకు ఇచ్చే పింఛన్‌లను రేవంత్‌రెడ్డి సర్కారు రికవరీ చేస్తూ, మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నదని ట్వీట్ చేశారు. దీనిపై ప్రభుత్వం కూడా వివరణ ఇచ్చింది. తాజాగా ఆది వారం సీఎస్ శాంతికుమారి పై ఉత్తర్వులు జారీ చేశారు.

# పర్యాటకంపై సర్కార్ దృష్టి



(మొదటి తరువాయి)

ఆలయాలు రాష్ట్రంలో బహుళ ప్రాచుర్యం పొందాయి. దేశ, విదేశాలనుంచి పర్యాటకులు తరలి వస్తారు. వీటిలతో పాటు కాళేశ్వరం, ధర్మపురి, కొండగట్టు, మంథని తదితర పుణ్యక్షేత్రాలను కలుపుతూ టెంపుల్ టూరిజం కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఆయా ప్రాంతాలను సందర్శించే వారికి టూరిజం శాఖకు చెందిన ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనున్నారు. ఏకో టూరిజం మాదిరిగానే ఆధ్యాత్మిక టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది.

**ఏకో టూరిజం**

అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో ఏకో టూరిజం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మార్చి 14న ఓ కమిటీని ఏర్పాటు చేసింది. పరిశ్రమలు, గిరిజన, దేవాదాయ కమిషనర్లతోపాటు మొత్తం 17మంది ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఇప్పటికే సమావేశమైన ఈ కమిటీ ఏకో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టింది. పర్యావరణానికి, వన్య ప్రాణులకు హాని కలగకుండా, వాటి సహజ ఆవాసాలను పరిరక్షిస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ ఎకో టూరిజం పాలసీని తీసుకు రానున్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని 12 సర్క్యూట్లలో 40 స్పాట్లను గుర్తించారు. అడ్వెంచర్, రీక్రియేషన్, ఆధ్యాత్మిక, వారసత్వ, సినీ, వెడ్డింగ్, నేచర్ అండ్ వైల్డ్ లైఫ్, హెరిటేజ్ అండ్ కల్చర్ తదితర అంశాల ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపట్టనున్నారు. అటవీ, దేవాదాయ, రెవెన్యూ, పర్యాటక శాఖలు సమన్వయం చేసుకుని ఆ పాలసీని రూపొందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# నా గుండె సిద్దిపేట అని కొట్టుకుంటుంది

(మొదటి తరువాయి)

పదవ తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన 75 మంది విద్యార్థులకు స్వంత ఖర్చుతో ఒక్కొక్కరికి రూ10 వేల విలువైన ఐ ప్యాడ్స్‌ను హరీశ్ రావు ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట పదవ తరగతి ఫలితాల్లో వరుసగా ఐదు సార్లు అగ్రగామిగా నిలిచిందని, సిద్దిపేట పేరును నిలబెట్టిన మీకు అభినందనలని అన్నారు. ఒక ఎమ్మెల్యేగా తనకు గర్వంగా ఉందని, సిద్దిపేట పేరు చరిత్ర పుటల్లో నిలిపారని, ఉత్తమ ఫలితాలు పొందినప్పుడు కలిగే అనుభూతి గొప్పదన్నారు. పదవ తరగతి ఫలితాలు వచ్చిన సమయంలో తాను అమెరికాలో ఉన్నానని, పిల్లల తల్లిదండ్రులతో కాన్ఫరెన్స్‌లో మాట్లాడి అభినందనలు తెలిపానని తెలిపారు. ఎక్కడ ఉన్నా నా గుండె ఎప్పుడూ సిద్దిపేట కోసమే తపన పడుతుందని, అందరికి గుండె లయ లబ్ డబ్ కొట్టుకుంటుందని, అది తనకు మాత్రం సిద్దిపేట, సిద్దిపేట అని వినిపిస్తుందని అన్నారు. మంచి ర్యాంక్ వస్తే ఇంటి పెద్ద, తండ్రి ఎలా సంతోషంగా ఉంటాడో అలాగే తనకు సంతోషంగా ఉందన్నారు. అన్ని రకాలుగా విద్యార్థుల ఫలితాల కోసం తపన పడ్డానని, స్వంత ఖర్చుతో టిఫిన్, డిజిటల్ పుస్తకాలు ఇచ్చానని, పోయిన ఏడాది కంటే మన జిల్లా ఈసారి ఎక్కువ ఉత్తీర్ణత సాధించిందన్నారు. సిద్దిపేట నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్‌లో ఉందని, బాసరలో అత్యధికంగా సీట్లు వచ్చాయని, మీ ఫలితాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి కావాలన్నారు.

# కులవృత్తులకు ప్రోత్సాహం

(మొదటి తరువాయి)

అందిస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని లష్కర్‌గూడలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'కాటమయ్య రక్షణ కవచం' పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. సేఫ్టీ కిట్స్‌తో తాటి చెట్లు ఎక్కిన గీత కార్మికులతో సీఎం ముచ్చటించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కాటమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు.

పౌరుషానికి, పోరాటానికి మారుపేరు గౌడన్నలని, సర్వాయి పాపన్న, ధర్మభిక్షం లాంటి మహా నాయకులు మనకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఎవరెస్టు ఎక్కిన వారి అనుభవంతో రక్షణ కవచం కిట్లు తయారీ చేయించామని తెలిపారు. బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని చెప్పారు. వైఎస్ఆర్ హయాంలో బలహీన వర్గాల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకొచ్చారని, దాన్ని మళ్లీ పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు చేపట్టేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. రాష్ట్రంలో వన మహోత్సవంలో భాగంగా తాటి, ఈత చెట్ల పెంపకం చేపట్టాలని మంత్రి జూపల్లికి సూచించారు. చెరువు గట్లపై కూడా మొక్కలు నాటేలా ఇరిగేషన్ విభాగంతో మాట్లాడాలని మంత్రి శ్రీధర్ బాబుకు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్, ఫార్మా ఇండస్ట్రీ, అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ తెచ్చింది కాంగ్రెస్ కాదా..? ఎవరు తెచ్చారో ఓడిపోయి ఫామ్‌హౌస్‌లో ఉన్నోళ్లు సమాధానం చెప్పాలని అన్నారు. వారు తెచ్చిందల్లా రాష్ట్రానికి డ్రగ్స్, గంజాయి తప్పా ఏమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పని అయిపోయిందని అన్నవాళ్లే.. ఇప్పుడు వాళ్ల వైపు ఎంతమంది ఉన్నారో లెక్కపెట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగంగా కాంగ్రెస్‌కు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వస్తున్నారని, మీరు ప్రభుత్వాన్ని పడగొడతామంటే ప్రభుత్వాన్ని నిలబెట్టాలని వాళ్లు వస్తున్నారని స్పష్టం చేశారు. పదేండ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలకులు తెలంగాణను అప్పులకుప్పగా మార్చారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకెళ్తోందన్నారు. త్వరలోనే హయత్‌నగర్‌కు మెట్రో రాబోతుందని, ఇందుకు సంబంధించి అన్ని ప్రణాళికలు పూర్తయ్యాయని ప్రకటించారు. ఫార్మా కంపెనీల కోసం సేకరించిన భూమిలో వివిధ యూనివర్సిటీలు, మెడికల్ టూరిజం, పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. న్యూయార్క్ నగరంతో పోటీ పడేలా మహేశ్వరంలో ఒక అద్భుతమైన నగరం నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అద్భుతమైన రాచకొండ ప్రాంతాన్ని ఫిల్మ్ ఇండస్ట్రీకి అణువుగా మార్చబోతున్నామని చెప్పారు. రంగారెడ్డి జిల్లాకు మహర్దశ రాబోతోందని, ప్రపంచంలోనే అద్భుతమైన పర్యాటక కేంద్రంగా జిల్లాను తీర్చిదిద్దుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బూర వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ శశాంక తదితరులు హాజరయ్యారు.

# డీఎస్సీ రద్దు కుదరదు

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్‌ని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ విడుదల చేసి ఓట్ల కోసం తాపాత్రయ పడ్డారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. మరో డీఎస్సీ కూడా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. త్వరలోనే పోస్టుల సంఖ్యతో నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. తమ ప్రభుత్వం రాగానే గ్రూప్ వన్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యువకులు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని గుర్తించామని అన్నారు. గ్రూప్ 2 కూడా గత ప్రభుత్వం మూడు సార్లు వాయిదా వేసిందని తెలిపారు. తమ ప్రభుత్వం మళ్లీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిందన్నారు. ఇవి కాక వివిధ శాఖల్లో పోస్టులు 13321 టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో భర్తీ చేస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కొట్లాడి రాష్ట్రాన్ని తెచ్చుకున్నది ఉద్యోగాల కోసమేనన్నారు. అనేక ఉద్యమాలు, విద్యార్థుల ఆత్మబలిదానాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు. అందుకే తమ ప్రభుత్వం ఉద్యోగాలపై దృష్టి సారించిందనీ, ఇప్పటికే 30వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు. విద్యా వ్యవస్థ బలోపేతం, పేద విద్యార్థులకు మంచి విద్యనందించాలని డీఎస్సీ ప్రకటించామని తెలిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు, నిరుద్యోగ యువతీ యువకులకు గమనించాలని విక్రమార్క విజ్ఞప్తి చేశారు.

# ట్రంప్‌పై హత్యాయత్నం

(మొదటి తరువాయి)

అధికారులు ఒక ఆర్మాలైట్ రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాల్పుల ఘటనలో ఒక ప్రేక్షకుడు కూడా చనిపోయాడని, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని అసోసియేటెడ్ ప్రెస్ వార్తాసంస్థ తెలిపింది. త్వరలో జరగబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఘటన అనంతరం ట్రంప్ సామాజిక మాధ్యమంలో ఓ ప్రకటన విడుదల చేశారు. 'నా ఎడమ చెవి పైన గాయమైంది. శబ్దం వినపడగానే ఏదో జరిగిందని అర్థమైంది. కాల్పుల శబ్దాలు వినిపించాయి. నా చర్మంలో తూటా దిగిందని అనుకున్నాను. చాలా రక్తం కారింది' అని ఆయన తెలిపారు. కాల్పుల ఘటన నేపథ్యంలో సీక్రెట్ సర్వీస్, స్థానిక పోలీసులు, ఎఫ్‌బీఐ సంయుక్తంగా దర్యాప్తు ప్రారంభించాయి.

**పార్టీ సదస్సుకు ముందు**

విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో మరో రెండు రోజుల్లో రిపబ్లిక్ పార్టీ జాతీయ సదస్సు జరగాల్సి ఉంది. ఆ సదస్సులోనే రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా ట్రంప్‌ను అధికారికంగా నామినేట్ చేస్తారు. కాల్పుల ఘటన అనంతరం రిపబ్లికన్ పార్టీ జాతీయ కమిటీ, ట్రంప్ ప్రచారకర్తలు సంయుక్తంగా ఒక ప్రకటన చేస్తూ 'మిల్వాకీలో మీతో కలవాలని ట్రంప్ కోరుకుంటున్నారు. సదస్సు యథావిధిగా జరుగుతుంది. అమెరికాకు 47వ అధ్యక్షుడిగా పనిచేసేందుకు ఈ సదస్సు ఆయనను నామినేట్ చేస్తుంది' అని తెలిపారు.

**ఎవరీ క్రూక్స్ ?**

ట్రంప్‌పై హత్యాయత్నం చేసిన 20 సంవత్సరాల థామస్ మాథ్యూ క్రూక్స్ పెన్సిల్వేనియాలోని బెథెల్ పార్కుకు చెందినవాడు. 2021లో డెమొక్రాట్లకు అనుబంధంగా పనిచేసే ప్రోగ్రెసివ్ టర్న్‌ఔట్ ప్రాజెక్టుకు పదిహేను డాలర్లు విరాళంగా ఇచ్చాడు. ప్రభుత్వ ఓటింగ్ రికార్డుల ప్రకారం ఇతను రిపబ్లికన్ పార్టీ మద్దతుదారుగా తన పేరును నమోదు చేసుకున్నాడు. ప్రస్తుతం అతని ఇంటి వద్ద భారీగా పోలీసులను మోహరించారు. క్రూక్స్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అయ్యాయి. కాల్పులకు ముందు అతను రికార్డు చేసినట్లు చెబుతున్న ఓ వీడియో కూడా సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతోంది. రిపబ్లికన్ పార్టీని, ట్రంప్‌ను తాను ద్వేషిస్తున్నానని అతను అందులో చెప్పాడు.

**లింకన్ నుంచి ట్రంప్ వరకూ**

హత్యలు, దాడులతో రక్తమోడిన అగ్రరాజ్యం

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిపై, అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులపై దాడి జరగడం ఇది మొదటిసారి ఏమీ కాదు. దేశాధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, అధ్యక్ష ఎన్నికల క్షేత్రంలో నిలిచిన అభ్యర్థులే లక్ష్యంగా గతంలో అనేక రాజకీయ హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆ వివరాలు ~

**-కామెడీ షోకు హాజరైనప్పుడు**

హత్యకు గురైన తొలి అమెరికా అధ్యక్షుడు అబ్రహం లింకన్. 1865 ఏప్రిల్ 14న ఆయనను జాన్ విల్కెస్ బూత్ కాల్చి చంపాడు. లింకన్, ఆయన భార్య మేరీ టాడ్ లింకన్ వాషింగ్టన్‌లోని ఫోర్డ్స్ థియేటర్‌లో 'అవర్ అమెరికన్ కజిన్' అనే కామెడీ షోకు హాజరైన సమయంలో దాడి జరిగింది. తల వెనుక తీవ్ర గాయాలైన లింకన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. నల్ల జాతీయుల హక్కులకు మద్దతు ఇవ్వడమే లింకన్ హత్యకు కారణమని తేలింది. లింకన్ మరణానంతరం ఉపాధ్యక్షుడు అండ్రూ జాన్సన్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. లింకన్‌పై దాడి జరిగిన నెలలోనే 26వ తేదీన వర్జీనియాలోని బౌలింగ్ గ్రీన్ సమీపంలో ధాన్యపు కొట్టులో దాక్కున్న బూత్‌ను కాల్చి చంపారు.

**బాధ్యతలు స్వీకరించిన ఆరు నెలలకే**

అమెరికా 20వ అధ్యక్షుడైన అమెస్ గార్ఫీల్డ్‌ను హత్య చేశారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆరు నెలలకే ఆయన హత్యకు గురయ్యారు. 1881 జూలై 2న న్యూజిలాండ్ వెళ్లేందుకు వాషింగ్టన్ రైల్వే స్టేషన్‌లో రైలు కోసం నడుస్తుండగా ఛార్లెస్ గిటౌ అనే వ్యక్తి ఆయనపై కాల్పులు జరిపాడు. గార్ఫీల్డ్ ఛాతిలో దిగబడిన తూటాను ఓ పరికరంతో కనిపెట్టేందుకు టెలిఫోన్‌ను కనుగొన్న అలగ్జాండర్ గ్రహం బెల్ చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఈ పరికరాన్ని దేశాధ్యక్షుడి కోసం ప్రత్యేకంగా తయారు చేశారు. కాల్పుల ఘటనలో తీవ్రంగా గాయపడిన గార్ఫీల్డ్ అనేక వారాల పాటు శ్వేతసౌధంలోనే చికిత్స పొందారు. చివరికి న్యూజెర్సీ తీరానికి తరలిస్తుండగా సెప్టెంబరులో చనిపోయారు. గిటౌను నేరస్తుడిగా నిర్ధారించి 1982లో ఉరి తీశారు.

**ప్రజలతో కరచాలనం చేస్తుండగా**

అమెరికా 25వ అధ్యక్షుడైన విలియం మెకిన్లే 1901 సెప్టెంబర్ 1న న్యూయార్క్‌లోని బఫెలోలో హత్యకు గురయ్యారు. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం వారితో కరచాలనం చేస్తుండగా 28 సంవత్సరాల నిరుద్యోగ వైద్యుడు లియాన్ ఎఫ్ జోల్గోజ్ ఆయన ఛాతిపై పాయింట్-బ్లాంక్ రేంజ్‌లో రెండుసార్లు కాల్పులు జరిపాడు. మెకిన్లే కోలుకుంటారని వైద్యులు భావించినప్పటికీ బులెట్ గాయం చుట్టూ తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ సోకడంతో సెప్టెంబర్ 14న ప్రాణాలు కోల్పోయారు. అదే ఏడాది అక్టోబర్ 29న జోల్గోజ్‌ను దోషిగా నిర్ధారించి ఎలక్ట్రిక్ కుర్చీలో కూర్చోబెట్టి హతమార్చారు.

**భార్యతో కలిసి పర్యటిస్తుండగా**

1965 నవంబర్‌లో 35వ అధ్యక్షుడైన జాన్ ఎఫ్ కెన్నడీ తన సతీమణి జాక్వెలిన్ కెన్నడీతో కలిసి డల్లాస్‌లో పర్యటిస్తుండగా మాటున దాగిన హంతకుడు లీ ఆర్వీ ఆస్వాయిడ్ అత్యంత శక్తివంతమైన తుపాకీతో కాల్చాడు. తీవ్రంగా గాయపడిన కెన్నడీని పర్క్‌ల్యాండ్ ఆస్పత్రికి తరలించగా అక్కడ ఆయన కన్నుమూశారు.

# పార్టీ ఫిరాయింపులు తప్పా. ప్రజా సమస్యలు పట్టవా

-కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు జూలకంటి ప్రశ్న



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
పార్టీ ఫిరాయింపులు తప్పా... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమస్యలు పట్టడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఏడు నెలలు గెలిచిందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 40 రోజులు దాటిందని ఇప్పటివరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పార్టీ ఫిరాయింపులపై దృష్టి పెట్టారని ధ్వజమెత్తారు. దేశ రాష్ట్ర ప్రయోజనాలను ప్రభుత్వాలు మర్చిపోయారని చెప్పారువంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని అందులో ఒకటి రెండు హామీలు తప్ప మిగిలిన పథకాలు అమలు చేయడం లేదని చెప్పారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, పెన్షన్ పెంపు, వ్యవసాయ ప్రణాళిక, నిరుద్యోగ సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతు భరోసా అమలు చేసేందుకు ఇప్పుడు రైతుల అభిప్రాయాలు సేకరించడం సరైనది కాదని ఆనాడు ఎన్నికల ముందు ఎవరి అభిప్రాయాలు తీసుకొని హామీ ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న 13 సమస్యలపై ఇప్పటికే ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని లేకపోతే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు మొదలవుతాయని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో చేసిన తప్పులనే మళ్లీ చేస్తుందని విమర్శించారు రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి కోసం దృష్టి పెట్టడం లేదని కనీసం నిధులు తీయడంలో కూడా శ్రద్ధ చూపడం లేదన్నారు కేవలం కాంగ్రెస్ను తిట్టేందుకే వారు ఉన్నట్లు కనిపిస్తుందని విమర్శించారు ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమి రెడ్డి, రేమిడల పరుశు రాములు, పాదురీ శశిధర్ రెడ్డి, పగిడోజు రామ్మూర్తి, పత్తిపాక అప్పారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు, చారి తదితరులు పాల్గొన్నారు.

## మొహరం(పీర్ల) పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని కొత్త గుండ్ల పల్లి,బీసీ కాలనీలో,మొహారం (పీర్ల) పండుగ సంబరాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి అస్సయ్ దులో అంటూ అందరితో కలసి ఆడారు.మొహారం పండుగ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో కౌన్సిలర్లు,పట్టణ, నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ మండల బీఆర్ఎస్వై నాయకులు ముందస్తు అరెస్ట్






**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**
డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలంటూ హైదరాబాద్ లో నిరుద్యోగులు ధర్నా చేస్తుండగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలంలో బీఆర్ఎస్వై మండల యువజన అధ్యక్షులు బీస కృష్ణంరాజు గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేష్ లను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.

## భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ బొజ్జ సూర్య నారాయణ రెడ్డి

-ఉపకార వేతనాల బకాయిలు రాక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపీకి దృష్టికి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
తెలంగాణా ప్రైవేట్ డిగ్రీ , పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొజ్జ సూర్య నారాయణ రెడ్డి హైదరాబాద్ లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిసి శాలువతో సన్మానించారు . ఈ సందర్భంగా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి ప్రైవేట్ డిగ్రీ , పీజీ కళాశాలల పరిస్థితులను వివరించారు . ఫీజు రియంబర్స్ మెంట్ , ఉపకార వేతన బకాయిలు రాక కళాశాల అద్దెలు చెల్లించలేక యాజమాన్యం వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు . మీ ద్వారా మా కళాశాల వాళ్ళ ఇబ్బందులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రుల దృష్టికి తీసుకొని పోయి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు . విషయం చెప్పగానే ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందిస్తూ డిగ్రీ , పీజీ కళాశాలల సమస్యలు నాకు తెలుసు అని తప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని పోతా అని ఇది ఒక్క భువనగిరి పార్లమెంట్ పరిధి సమస్య కాదు అని రాష్ట్రం మొత్తం ఇవే ఇబ్బందులు పడుతున్న కళాశాలలకు మా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు . సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోయి పరిష్కరిస్తా అని హామీ ఇచ్చిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి రాష్ట్ర డిగ్రీ , పీజీ కళాశాలల తరుపున ధన్యవాదాలు తెలిపారు .

# మానవత్వం పరిమళించిన వేళ

-బ్యాచ్ మెట్లే.. తోబుట్టువులుగా
-ఎస్ఐ శ్రీనివాస్ కుటుంబానికి అండగా నిలిచిన బ్యాచ్ మేట్లు
-ఏడాది పాటు ట్రైనింగ్ లో తోటి వారితో ఆప్యాయంగా మెలిగిన శీను
-శ్రీరాముల శ్రీను మరణంతో కుటుంబంలో విషాద ఛాయలు
-ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ కుటుంబానికి స్నేహితుల చేయూత
-రూ. 25 లక్షల ఆర్థిక సహాయం
-గాయాన్ని కొంతైనా మాన్పించే సాయం
-నీ ఆత్మకు శాంతి చేకూర్చే..ఆర్థిక దీపం అంటూ..నీ కుటుంబానికి స్నేహితుల భరోసా



చేసే వృత్తిలో పేరు ప్రఖ్యాతులు గాంచి..మంచి పోలీస్ అధికారిగా ప్రజల మన్ననలు పొంది..అనివార్య కారణాల వల్ల ఇటీవల ఆత్మహత్య చేసుకున్న అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబానికి 2014 బ్యాచ్ కు చెందిన తోటి స్నేహితులైన ఎస్ఐ లు ఏపీ, తెలంగాణ వెల్ఫేర్ సొసైటీ పేరు మీద ఆదివారం శ్రీనివాస్ సొంత గ్రామానికి చేరుకొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్నేహితుని కుటుంబ సభ్యులకు రూ. 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసి..స్నేహితుని కుటుంబానికి చేయూతనందించి..మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. తోటి స్నేహితుడు ఆత్మహత్య చేసుకోవడంతో..స్నేహితుడి కుటుంబానికి అండగా ఉండి..ఆ కుటుంబం వీధిపాలు కాకుండా చూసేందుకు ముందుకు వచ్చిన 2014 బ్యాచ్ కు చెందిన ఎస్ఐలకు పలువురు మేధావులు, ఉద్యోగులు, సహచార పోలీస్ అధికారులు, ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2014 బ్యాచ్ ఎస్ఐ లు చల్ల రాజు, గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్, బండి రామకృష్ణ, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ ఒడిలో ఒకే దగ్గర చదువుకుని ఆ తర్వాత ఎవరికి వారే యమునా తీరై 15 సంవత్సరాల తర్వాత కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో 2009 -10 సంవత్సరంలో విద్యనభ్యసించినటువంటి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు 15 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే వేదిక మీద కలవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తమ పూర్వ అనుభవాలను గుర్తు చేసుకుని ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసినటువంటి ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించి గురు నమస్కారం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి స్వామి రాజ్ పెంటయ్య కృష్ణయ్య పూర్వ విద్యార్థులు ఈదుల నరేష్ మంత్రి లింగస్వామి నాగరాజు ఎల్లయ్య పల్లెర్ల హరీష్ సుజిక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించిన ఎస్సై



**తరంగాలు ప్రతినిధి/నూగూరు వెంకటాపురం :-**
ఆదివారం రోజు ఉదయం మండల పరిధిలోని ఒంటిమామిడి గ్రామం లో ఎస్సై తిరుపతి రావు ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఎస్సై తో పాటు గా,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## భయంతో సీఎం రేవంత్ రెడ్డి బీజేవైఎం నాయకులను అక్రమ అరెస్టులు చెయ్యడం సిగ్గుచేటు

-బీజేవైఎం ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షులు పైళ్ళ ప్రశాంత్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
ప్రభుత్వం ఏర్పడి 200 రోజుల అయినప్పటికీ ఎలాంటి హామీలు నెరవేర్చాలేని ఈ అసమర్థ ప్రభుత్వం, ఎక్కడ పర్యటించాలన్న భయంతో ముందస్తు అరెస్టులు చేసి పర్యటించే దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రాష్ట్ర బీజేవైఎం యువ మోర్చా అంటేనే రేవంత్ రెడ్డికి వెన్నులో వణుకు వస్తుంది అందుకే బీజేవైఎం రాష్ట్ర యువమోర్చా ఎలాంటి పిలుపునిచ్చిన ముందుగానే అరెస్టులు చేస్తున్నారు. వేరే పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను కొనుక్కోవడం మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగులకు ఇచ్చిన హామీల మీద లేకపోగా అరెస్టులు చేయడం సిగ్గుచేటు. ఆదివారం రోజు సీఎం రేవంత్ రెడ్డి అబ్దుల్లాపూర్ మేట్ పర్యటన సందర్భంగా ఆత్మకూరు(ఎం) బీజేవైఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది . అరెస్ట్ అయిన బీజేవైఎం నాయకులు పోలీస్ స్టేషన్లో నిరసన తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు పైళ్ళ ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్, బీజేవైఎం మండల అధికార ప్రతినిధి పొన్నగాని సూర్య ప్రకాష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బండారు సాయి ముదిరాజ్ తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## మందుల సామేల్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామెల్ పుట్టిన రోజు సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలువా కప్పి యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి లడ్డు ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు డిసిసి అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి యాదగిరిగుట్ట కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ తదితరులు ఉన్నారు.

# కమిషనరేట్ లో డ్రగ్స్ కంట్రోల్ టీం

### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** మత్తు పదార్థాల నియంత్రణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ టీంను ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు.దేశ భవిష్యత్తు అయిన యువతతో పాటు విద్యార్థులను మత్తు పదార్థాల బారిన పడకుండా అలాగే గంజాయి లాంటి మత్తుపదార్థాల అక్రమ రవాణాతో పాటు విక్రయాలకు పాల్పడుతున్న నేరగాళ్ళపై ఉక్కుపాదాన్ని మోపి తద్వారా కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకై పోలీస్ కమిషనర్ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం ఏర్పాటుకు కమిషనర్ నిర్ణయించారు. ఒక రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ముగ్గురు ఆర్.ఎస్.ఐలు మరికొంత మంది పోలీస్ సిబ్బందితో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక విభాగం పోలీసులు ట్రై సిటితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా యువత మత్తు పదార్థాలను సేవించేందుకు అనువైన ప్రదేశాలతో పాటు కాలేజీలు, గంజాయి విక్రయాలు జరిగే పాఠశాలల, ప్రధాన కూడళ్ళు, సినిమా టాకీస్ లు, షాపింగ్ మాల్స్ పై దృష్టి సారించడంతో ప్రధానంగా రాత్రి సమయాల్లో నగరంలో గంజాయి వినియోగించేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించడం జరుగుతుంది. ఇందు కోసం ఈ ప్రత్యేక విభాగం స్థానిక పోలీసులతో నిరంతరం గస్తీ కొనసాగించడంతో పాటు పోలీసులకు అందిన సమాచారంతో స్థానిక పోలీసులతో కల్సి గంజాయి సేవించే ప్రాంతాలపై మెరుపుదాడి చేసి గంజాయి ప్రియులను అదుపులోకి తీసుకోని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని. అలాగే గంజాయి క్రయ విక్రయాలకు పాల్పడే వ్యక్తులపై కూడా ఈ విభాగం పోలీసులు ప్రత్యేక నజర్ వుంటుంది. ప్రధానంగా గంజాయి వినియోగంచే వ్యక్తులను కట్టడి చేయడం ద్వారా గంజాయి మత్తులో జరిగే నేరాలను అదుపు చేసేందుకు మరింత సులభమవుతుందని కమిషనర్ తెలిపారు. అలాగే ఈ మత్తు పదార్థాల నియంత్రణతో పాటు యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా అలాగే ఈ గంజాయి మహమ్మారి మీ ఇంటి దరి చేరకుండా మీ పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడకుండా ఉండాలంటే తల్లిదండ్రులతో పాటు ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతగా మత్తు పదార్థాల నిర్మూలన కై ప్రజలు పరోక్షంగా గంజాయి నియంత్రణలో భాగస్వాములు కావలసిన అవసరం వుందని.ఇందుకోసం మత్తు పదార్థాలను, సేవిస్తున్న, విక్రయిస్తున్న, రవాణా చేస్తున్న 8712584473 నంబర్ కు సమాచారం అందించాలని. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడటంతో పాటు అధిక మొత్తంలో గంజాయి సమాచారం అందించిన భారీ గా నగదు పురస్కరం అందజేయబడుతుందని.గంజాయి రహిత పోలీస్ కమిషనరేటే మనందరి ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన తెలిపారు.

## ఘనంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తనయుడు సాయి ప్రసన్న హాజరై శుభాకాంక్షలు తెలియజేసినారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ నాయకులు 21 వార్డు ఇంచార్జ్ పాతూరి ప్రసాద్,45 వార్డు ఇంచార్జ్ బంటు వెంకటేశ్వర్లు వీటి. సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు రాగిరెడ్డి జగ్గారెడ్డి ,వంకాయలపాటి చలపతిరావు ,గన్మెన్ రవీందర్ రెడ్డి, దండా ప్రభాకర్ రెడ్డి ,చెరుకూరి కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కుక్కల సురేష్,బీరవెల్లి సతీష్ రెడ్డి, బొంగరాల కిరణ్,అప్పనబోయిన రామకృష్ణ, మర్రి మాణిక్ భాష, ఎడ్ల సురేష్, వసుకుల శేఖర్ వాస్కుల గోపి, రామంజి శంకర్, గాదబోయిన హరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం మండల నాయకుల అరెస్టు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గ** ప్రభుత్వం ఏర్పడి 200 రోజుల అయినప్పటికీ ఎలాంటి హామీలు నెరవేర్చలేని ఈ అసమర్థ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ పర్యటించాలన్న భయంతో బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్టులు చేసి జైల్లో పెట్టే దౌర్భాగ్యం స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది ఆదివారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అబ్దుల్లాపూర్ మెట్ట్ పర్యటనకి వెలుతున్న సందర్భంగా ఎక్కడ బీజేవైఎం నాయకులు అడ్డుపడతారనే భయంతో ముందస్తుగా వలిగొండ మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం,నాయకులను ముందస్తు అనుమతి లేకుండా అరెస్టు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతు బీజేవైఎం నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ, నిరుద్యోగుల డిమాండ్లను వారికి ఇచ్చిన హామీలను నిరుద్యోగులకు ఇచ్చిన హామీ నెలకు 4000 నిరుద్యోగభృతి ఎట్టి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాల్సిందే లేకుంటే సిఎం రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్లిన అడ్డుకుంటామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు మండల బీజేపీ నాయకుల పూచీకత్తు మీద బీజేవైఎం,నాయకులను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్,బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ దంతూరి సత్తయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్,మండల సెక్రెటరీ మందుల నాగరాజు,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, బీజేవైఎం మండల ఆధ్యక్షులు,మందాడి రంజిత్ రెడ్డి,బీజేవైఎం మండలప్రధనకార్యదర్శి అమనగంటి శివ కుమార్,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు మైసోల్ల హరీష్ తదితరులను అరెస్టు చేయడం జరిగింది.

## మిర్యాలగూడ డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ప్రమాణస్వీకార మహోత్సవం





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ ఏఆర్సి గార్డెన్ మిర్యాలగూడ నందు రంగ రంగ వైభవంగా మిర్యాలగూడ డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ప్రమాణస్వీకారం మహోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు ముందుగా గౌరవాధ్యక్షులుగా నూకల వేణుగోపాల్ రెడ్డి ని నల్గొండ జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీమన్నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు తరువాత అధ్యక్షులుగా గంధం నాగరాజు చక్రి ని ప్రమాణ స్వీకారం చేయించారు ప్రధాన కార్యదర్శిగా పందిరి లక్ష్మణ్ కోశాధికారిగా చెరుపల్లి నాగార్జున పార్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు , వసంతచారి, ఉపాధ్యక్షులు జలనీల రాజశేఖర్, సద్దాం,రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్రి ఎలియాస్, కమిటీ మెంబర్స్ అందరూ ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ యూనియన్ కు భవన నిర్మాణానికి సహకరిస్తానని చెప్పారు యూనియన్ లో తీసుకునే నిర్ణయాలు కమిటీ మెంబర్స్ స్వతహాగా కాకుండా అందరూ ఫోటోగ్రాఫర్స్ ఆమోదయోగ్యంగా నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు సీనియర్ ఫోటోగ్రాఫర్స్ డివిజన్ ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు

# వెల్నెస్ బై హార్ట్ ఫుల్ నెస్ వారి ఆధ్వర్యంలో అందరికీ ఆరోగ్యం





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

వెల్నెస్ బై హార్ట్ ఫుల్ నెస్ (శ్రీరామ చంద్ర మిషన్) సంస్థ వారి సహకారంతో మన మిర్యాలగూడ లో వారు రెండు రోజులపాటు నిర్వహించే ఉచిత ఆరోగ్య శిబిరాన్ని బి ఎల్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రసన్న కుమార్, ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ , శ్రీ రామచంద్ర మిషన్ సభ్యులు ఆదివారం ఉదయం పది గంటలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడానికి పెద్ద ఎత్తున మిర్యాలగూడ పట్టణవాసులు తరలి వచ్చారు. బిఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మరియు ఉచిత యోగ ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ కార్యక్రమ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఇతర కార్యక్రమాల వల్ల మిర్యాలగూడ శాసన సభ్యులు (బి.ఎల్.ఆర్) సంస్థ సభ్యులకు తన సందేశాన్ని అందించారు. వారు మాట్లాడుతూ ఈ సంస్థ ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన కన్హా ఆశ్రమం వేదికగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాల్లో ముఖ్యంగా యోగ, ధ్యానము, పర్యావరణ సంరక్షణ, ఆరోగ్య శిబిరాలు, పిల్లలకు ఏకాగ్రత , అంత దృష్టి పెంపొందించే బ్రెటర్ మైండ్స్, గీతోపదేశం, ఒత్తిడిని దూరం చేసే క్లాస్ రూమ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేయడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ ఈ సంస్థ నిర్వహించే సేవలన్నీ అందరికీ చేరువ చేయడంలో తన వంతు సహకారం ఉంటుందని తెలియజేస్తూ సంస్థ సభ్యులకి శుభాభినందనలు తెలియజేశారు.

## జగన్నాథ్ రథయాత్రను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్లో కూకట్ పల్లి ఇస్కాన్ ఆలయం వారిచే నిర్వహిస్తున్న పూరి జగన్నాథ్ స్వామి వారి రథ యాత్రను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి,పట్టణ నాయకులు ఎరుకల హేమెందర్ గౌడ్, కౌన్సిలర్లు ముక్కార్ల మల్లేష్ యాదవ్,గౌలికార్ అరుణ రాజేష్,పట్టణ అధ్యక్షులు బందరపు బిక్షపతి గౌడ్,పన్నీరు భరత్,కౌకుంట్లా భలరెడ్డి, కూరగాయల కృష్ణ,కాలకుంట్ల శేఖర్,గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, మరియు పట్టణ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

-రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ కేంద్రంలో ఈ నెల 19న యాదగిరిగుట్ట లక్కీ పంక్షన్ హాల్లో జరుగబోయే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో లక్కీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసినరాష్ట్ర, జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎస్సి వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులను ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిలను ఆహ్వానించబోతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాదిగ, మాదిగ ఉపకులాల వారితో పాటు, మేధావులు, విద్యావంతులు, కళాకారులు, ఉద్యోగస్తులు, లాయర్లు, వివిధ రంగాల ప్రముఖులు హాజరు అవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల గెలువయ్య, మంచాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు కూరేళ్ల రమేష్ మాదిగ, లాయర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ దప్పు వీరస్వామి, బొట్ల శంకర్, భూషి మహేష్, చిరంజీవి, బొట్ల శ్రీనివాస్, బైరపాక నాగరాజు, క్యాసగల్ల రమేష్, సంగి స్వామి, గుర్రం మహేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో పనిచేస్తానని, జాతి కోసం న్యాయబద్ధంగా పోరాటం చేస్తూ, ఎమ్మార్పీఎస్ సంఘాన్ని బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తూ సంఘం కోసం పాటుపడతానని బొట్ల శంకర్ మాదిగ తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు.

## మాదకద్రవ్యాలు పైన యువతకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఎస్ కృష్ణయ్య






**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో గ్రామ ప్రజలతో ఎస్సై ఎస్ కృష్ణయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మీద యువతకు , ప్రజలకు అవగాహన నిర్వహించారు . డ్రగ్స్ వల్ల ఆరోగ్యం మీద, జీవితాల మీద పడే చెడు ప్రభావాల గురించి వివరించారు. మాదక ద్రవ్యాలు వాడిన మరియు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు . డ్రగ్స్ మీ జీవితాలను నాశనం చేస్తుంది అని యువత వాటికి బానిస కాకుండా మీ బంగారు భవిష్యత్ మీద దృష్టి పెట్టాలని కోరారు . గ్రామంలో అపరిచిత వ్యక్తులు వచ్చిన లేక అపరిచిత వ్యక్తుల దగ్గర నుంచి డ్రగ్స్ సంబంధించిన ఫోన్ కాల్ వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని అన్నారు . ఎవరు కూడా సైబర్ మోసగాళ్ల చేతిలో పడొద్దు అని మీకు అవసరం లేని వాట్సప్ లింక్ లను ఓపెన్ చేయొద్దు అని అన్నారు . అలా ఓపెన్ చేస్తే మీ ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉంది అని ప్రజలు ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండాలని అన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , గ్రామ ప్రజలు , యువత , మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన రియాజ్

-సన్మానించిన గ్రంథాలయ పార్ట్ టైం స్వీపర్ల సంఘం అధ్యక్షుడు ఎలగందుల శ్రీనివాస్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా డాక్టర్ రియాజ్ బాధ్యతలు స్వీకరిస్తున్న శుభ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ పార్ట్ టైం స్వీపర్ల అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . పార్ట్ టైం స్వీపర్లను పూర్తి స్థాయిలో మా సేవలను వినియోగించుకొని గ్రంథాలయ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలని కోరారు .

## మృతుడు బోధాసు దుర్గయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం,5000 రూ,, ల ఆర్థిక సహాయం అందచేత



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ 10వ వార్డ్ లో ఇటీవల మరణించిన బోధాసు దుర్గయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి 50కిలోల బియ్యం మరియు 5000వేల రూపాయల సహాయం చేసిన కాంగ్రేస్ నాయకుడు వంగపల్లి అరుణ్ కుమార్. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కటబత్తిని ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు అకవారం కృష్ణ , పల్లపు బాలయ్య, బోడసు లింగయ్య,ఎక్కల్దేవి దినేష్,పులగం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన హైమ్యాక్స్ లైట్లను ఏర్పాటు చేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద ఇటీవల గాలివానలకు ధ్వంసమైన హై మాక్స్ లైట్లను తొలగించి వాటి స్థానంలో సొంత నిధులతో నూతన హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. ఈ సందర్భంగా గ్రామస్తులు నూతన హైమాక్స్లైట్లను ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లు పెంచేవిధంగా ప్రజలకు సేవలందించాలి

-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

-సిపిని కలిసిన నూతన ఎస్ఐలు




**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లు పెంచేవిధంగా ప్రజలకు సేవాలాందించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ నూతన ఎస్.ఐలకు సూచించారు.ఇటీవల ఎస్ఐ లుగా పదోన్నతి పొంది స్పెషల్ బ్రాంచ్ నూతన ఎస్. ఐలుగా నియమించబడిన ఎస్. ఐలు నజీర్, సారంగపాణి, రమేష్ లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మార్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు.

## అభిలాష్ భౌతిక దేహానికి టెస్కబ్ చైర్మన్ మార్నేని నివాళి






**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల తిరుపతి కుమారుడు అభిలాష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు . విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఎంజీఎం మార్చురీ వద్ద అభిలాష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్ రావు,స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## టెస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ను కలిసిన

-ఐనవోలు ఎస్సై పి.శ్రీనివాస్



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** ఐనవోలు మండలం సబ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి పులమొక్కను అందజేశారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ కి టెస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం జోర్క శివకుమార్(18) తన తండ్రి మరణించడంతో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు పంటలు సరిగా పండకపోవడంతో మానసికంగా కృంగిపోయి శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు మృతుని తల్లి పనికి వెళ్లి వచ్చేసరికి విగతజీవిగా పడి ఉన్నాడు తన కొడుకు మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తరంగాలు/హైదారాబాద్** ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని వారి నివాసంలో వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, పుల్లా సుధాకర్ గౌడ్,తదితరులు ఉన్నారు

## పొలగాని సైదులు గౌడ్- మంజుల గార్ల కుమారుడు గోపి చందు, సిరి లను ఆశీర్వదించిన నల్లమోతు భాస్కర్ రావు



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ వేములపల్లి మండల శెట్టిపాలెం యమ్ వై ఆర్ ఫంక్షన్ హాల్ నందు పొలగాని సైదులు గౌడ్- మంజుల గార్ల కుమారుడు గోపి చందు, కూతురు సిరి ల నూతన పట్టు వస్త్రాల0కరణ మహెూత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. ఇట్టి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే & బి ఆర్ ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజక వర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు కార్యక్రమములో జెడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యులు ఎండి. మోషీన్ అలీ, బి ఆర్ ఎస్ పార్టీ మాడ్గులపల్లి మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ ప ఎ సి యస్, ఛైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్, మంగాపురం తాజా మాజీ సర్పంచ్ సాయిని సైదులు, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులులి మరియు కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

## కలిసి శ్రమిద్దాం ప్రగతిని సాధిద్దాం

**-ఎంపీ డాక్టర్ మల్లు రవి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



వనపర్తి తరంగాలు

నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి జన్మదిన సందర్భంగా ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హైదరాబాదులోని ఎంపీ నివాసంలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి శ్రమించి ప్రగతిని సాధిస్తామని పేర్కొన్నారు.

## నల్లమల లో చారిత్రక కట్టడాలపై గుప్తనిధుల తవ్వకాలు

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు**



అచ్చంపేట తరంగాలు

అమ్రాబాద్ మండలం మున్ననూరు గ్రామ సమీపంలో తలుపుల కురువ కమాన్ కింద గుప్త నిధుల కోసం వారం రోజుల క్రితం గుర్తు తెలవని వ్యక్తులు తవ్వకాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు బిజెపి బృందం పరిశీలించి మాట్లాడుతూ నల్లమల లో పర్యాటకులు ఒక వాటర్ బాటిల్ తీసుకొని పోతే గమనించి 2000 రూపాయలు ఫైన్ వేసిన ఫారెస్ట్ అధికారులు చెక్పోస్ట్ కు కూతవేటు దూరంలో తలుపుల కురువ కమాన్ వద్ద వ్యక్తులు తోమ్మినారా లేక యంత్రం తో గుప్తనిధుల తవ్వకాలు జరిపినారా వారం గడుస్తున్న డీఎఫ్ఓ ఈ విషయంపై విచారణ చేపట్టినారాతవ్వకాలు జరిపిన వ్యక్తులను యంత్రాన్ని ఎందుకు గుర్తించలేకపోతున్నారు ఈ విషయంపై అధికారులు స్పందించడం లేదు అంటే అధికారుల కను సన్న లో ఈ తవ్వకాలు జరుగుతున్నాయని ప్రజలు అనుకుంటున్నారుకనుక ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు ఫారెస్ట్ అధికారులు నమ్మకాన్ని కలిగించే విధంగా చర్యలు తీసుకొని దోషులను శిక్షించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో బిజెపి అమ్రాబాద్ మండల అధ్యక్షులు గోలి రాజు బిజెపి సీనియర్ నాయకులు నోముల శంకర్ గౌడ్ బొడ్డుపల్లి శ్రీనివాస్ పెర్ముల్లా ప్రసాద్ పగిడి పాల అనిల్ శాంతి శ్రీనివాస్ గౌడ్ పాల్గొనడం జరిగింది

# రైతుల అభివృద్దే మొదటి ప్రాధాన్యత

**-జనగామ జిల్లా నర్మెట్ట నుండి తొలి పర్యటన**
**-టీఎస్ ఆయిల్ ఫేట్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కంపెనీల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తా**
**-రైతాంగానికి ఆయిల్ ఫామ్ సాగుపై చైతన్యం తీసుకురావడమే లక్ష్యం**
**-ఎన్ఎంఈఓ- ఓ పి బడ్జెట్లో కేంద్రం వాటాను పెంచాలి**
**-టన్ను ఆయిల్ ఫామ్ కు రూ.18వేలు అందించాలి**
**-ఆయిల్ ఫామ్ సాగు ప్రోత్సాహాల కింద ఇచ్చే పరికరాలకు జీఎస్టీ తీసివేయాలి**
**-కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తా**
**-ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి**



తరంగాలు ప్రతినిధి/వరంగల్:

రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాల్లో అవగాహ నసదస్సులు నిర్వహించి రైతంగానికి ఆయిల్ ఫామ్ సాగుపైచైతన్యం తీసుకొస్తానని,దానికోసం క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా వరంగల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతన్నలకు,రైతు కూలీలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ గా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు హారతులు పట్టి జేజేలు పలికారు ఆశ్వీరదించాం తెలిపాయ నూతన ప్రభుత్వం ..ప్రజా ప్రభుత్వం..రైతన్న కు అండా ఇందిరమ్మ రాజ్యం వచ్చి ఏడు నెలల ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా రైతు సంక్షేమ ప్రభుత్వంగా అడుగులు వేస్తున్న సందర్భం మన కనుల ముందు కనబడు తుందన్నారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలబడడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా బాధ్యతలు ఇచ్చారు. ఇది దేశానికి అన్నం పెట్టే రైతన్నల రుణం తీర్చుకునేందుకు రైతు బిడ్డగా నాకు ఒక మంచి అవకాశం అని నేను సంతోషిస్తున్నానన్నారు. అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరావుకు.. క్రుతజ్ఞతలు తెలియజేశారు. గతంలో డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగానికి ఏ విధంగా మేలు చేసానో మీ అందరి తెలిసిందే అని అన్నారు. అభివ్రుద్ధి జరగడమంటే అద్దాల మేడలు,రంగుల గోడలు కాదు.... అలంటివాటిని చూపించి అభివ్రుద్ధి జరిగిందని ఎవరైననా భ్రమ పడితే ప్రజలకు,రైతన్నలకు ఎలాంటి ప్రయోజం లేదు. దేశానికి వెన్నెముఖ రైతన్న ఆ రైతన్న పండించిన పంట.. ఆ పంటకు కనీస మద్దతు ధర..రైతన్నకు బరోసా ఇవ్వడం అని ఆన్నారు అంటే వ్యవసాయం బాగుపడినపుడే రైతన్న సంతోషంగా వుంటడు. రాష్ట్రంలో ప్యాడి ఎక్కువగా వస్తున్నది.దాని నుంచి ఇతర పంటలకు మారాల్సిన అవసరముందని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్న విషయం మనకూ ఆయిల్పామ్ సాగుకు అనుకూలమైన తెలంగాణ భూములు వాతావరణం అనుకులం కాబట్టి ఆయిల్పామ్ను సాగు చేయడం రైతుకు మేలు అయ్యే అవకాశం వుంది.రాష్ట్రంలో 12 లక్షల హెక్టార్లలో (30 లక్షల ఎకరాల్లో) ఆయిల్పామ్లను సాగు చేయడం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్ ఎం ఈ ఓ- ఓ పికింద బడ్జెట్లో కేంద్రం వాటాను పెంచాల్సిన అవసరం వుందని, ఆయిల్ పామ్కు టన్నుకు కనీస గ్యారెంటీ ధర రూ.18వేలు అందించాలని,ఆయిల్ పామ్కు బిందు సేద్యంపై సూచిక ధరను పెంచాలని, జీఎస్టీ తో అధనంగా రైతుపై ఎకరానికి 3 500 భారం పడుతున్నందున ఈ ఆయిల్ ఫాం సాగుకు ప్రొత్సాహాల కింద ఇచ్చే పరికరాలకు జీఎస్టీ నుంచి తప్పించాలని కేంద్ర ప్రభుత్వాకి కూడా లేఖ రాస్తానని అన్నారు. తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ ఆయిల్సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ (టీఎస్ ఆయిల్ఫెడ్) ఆధ్వర్యంలో పనిచేస్తున్న కంపెనీల పని తీరు ను క్షేత్రస్థాయిలో విజిట్ చేసి లోటు పాట్లను సరిదిద్ది ఆయిల్ ఫాం రైతాంగం ను ఆదుకునేందుకు మొదటి ప్రాధన్యత పెట్టుకుంటానన్నారు జనగామ జిల్లా నర్మెట్ట ఏరియాలో వున్న ఆయిల్ ఫాం సాగు.. ఫ్యాక్టరీల పనితీరు పై తొలిపర్యటన చేయబోతున్నట్లు తెలిపారు.

# మానుకోట కల నెరవేరేనా యువతకు ఉపాధి దొరికేనా కేంద్రం కరుణించేనా

**-నిర్లక్ష్యంకు గురి అవుతున్న రైల్వే ప్రాజెక్టులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని ప్రజల వినతులు**




తరంగాలు -మహబూబాబాద్

ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, భువనేశ్వర్ వంటి దేశంలోనే ప్రధాన నగరాలకు విస్తరించిన రైలు మార్గం... నేషనల్ హైవే 365 వెళ్తున్న గిరిజన పార్లమెంట్ కేంద్రం, జిల్లా ప్రధాన పట్టణం అయిన మహబూబాబాద్ లో రైల్వే ప్రాజెక్టులు తీసుకుని రావడంలో ప్రజా ప్రతినిధులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు అని ఆరోపణలు వినిపిస్తున్నారు ఢిల్లీ, చెన్నై, విశాఖపట్నం వెళ్లాలంటే అటు ఖమ్మం గాని ఇటు వరంగల్ వెళ్లే పరిస్థితి నెలకొంది మహబూబాబాద్ మీదుగా అనేక రైళ్లు వెళు తున్న ఒక్క నిమిషం హాల్టింగ్ లేఖ వేలాది జేబులకు చిల్లులు పడట్టంమే కాక గంటల కొద్దీ సమయం వృధా అవుతుంది జిల్లా కేంద్రం అయినా మహబూబాబాద్ లో పలు రైళ్ల హాల్టింగ్ కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నప్పటికి పట్టించుకునే పాపాన లేరని ఆరోపణలు వెళువెత్తుతున్నాయి మహబూబాబాద్ లో ప్రతి సంవత్సరం 22 కోట్లకు పైగా ఆదాయం వస్తున్నా గాని A క్లాస్ స్టేషన్ గా రైల్వే అధికారులు గుర్తించడం లేదు A క్లాస్ స్టేషన్ గా గుర్తిస్తే అనేక సదుపాయాలతో పాటుగా అన్ని ఎక్స్ ప్రెస్ రైళ్ల హాల్టింగ్ ఉండే అవకాశం ఉంటుంది మహబూబాబాద్ పరిసర ప్రాంతాలలో విస్తారమైన ప్రభుత్వ భూమి ఉంది అటువంటి ప్రదేశంలో పోచ్ కానీమేము కార్ షెడ్ (అటు హైదరాబాద్ కానీ ఇటు రాజమండ్రిలో మాత్రమే మేము కార్ షెడ్ ఉంది ) కానీ ఏర్పాటు చేస్తే ఇక్కడి యువతకు ఉపాధి ఏర్పాటు చేయడంతో పాటు కాజీపేట నుండి మణుగూరు, సత్తుపల్లి, మఠంపల్లి, కొండపల్లి మధ్య ఉన్న పట్టణంలో రైల్వే ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే రైల్వేకు వ్యయ భారం తగ్గుతుంది యువత ఉపాధి దొరుకుతుంది అని రైల్వే వర్గాలు సైతం అభిప్రాయం పడుతున్నాయని మహబూబాబాద్ పట్టణంలో మరో ఆర్ ఓ బి మంజూరు అయినా నిర్మాణం మొదలు కాలుడు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే తుతూ మంత్రం హామీలు ఇస్తారు తరువాత ఎవరు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి ఇక నైనా గిరిజన ప్రాంతం అయిన మహబూబాబాద్ లో రైల్వే ప్రాజెక్టులపైన శ్రద్ద వహించాలని కోరుతున్నారు

## ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు



ఆమనగల్లు తరంగాలు

నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, డాక్టర్ మల్లు రవి 74 వ జన్మదిన వేడుకలు ఆదివారం ఉదయం ఎంపీ నివాసంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వసుపుల జంగయ్యల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి ఎంపీ తో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలంటూ ఆ భగవంతుని ప్రార్థించారు. జీవితంలో మరెన్నో పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.పుట్టినరోజు వేడుకల్ల రాము, దుబాయ్ శీను, పలువురు కాంగ్రెస్ నేతలు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ బోనాల పండుగలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే



వనపర్తి తరంగాలు

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రజాభవన్లో ఆదివారం నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బోనాల పండుగను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస రెడ్డి,జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ , ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇతర శాసనసభ్యులతో పాటు తాను పాల్గొనడం తనకెంతో తృప్తినిచ్చిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే , ముఖ్యమంత్రి గారితో పాటు మంత్రులకు, శాసనసభ్యులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ఐదు దశాబ్దాల వేడుకలు







**కుత్బుల్లాపూర్ తరంగాలు**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లిలోని వేదిక గార్డెన్స్ నందు హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సొసైటీ డైరెక్టర్లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ గారు మాట్లాడుతూ దేశ ప్రగతిలో హెచ్ఎంటి కంపెనీ, ఉద్యోగులు చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఇక్కడ ఉన్న మిషనరీ టూల్స్ తో దేశంలోని ఎటువంటి రంగానికైనా ప్రత్యేక యంత్రాలను తయారు చేసే సామర్థ్యం ఈ కంపెనీ సొంతమన్నారు. ఇటువంటి ప్రఖ్యాత కంపెనీలో తమ సేవలను అందించిన డైరెక్టర్లను సన్మానించడం చాలా మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు రాజబాబు, ఉపాధ్యక్షులు టివి. సత్యనారాయణ, కోశాధికారి వికాస్, కార్యదర్శి ఓ. పండరి, డైరెక్టర్లు తులసీదాస్, శ్రీశైలం, అనంతరాములు, కళావతి, విజయలక్ష్మి, ఏ. శ్రీశైలం, కో ఆప్షన్ సభ్యులు ఈ. శ్రీశైలం, జి. సత్యనారాయణ, ఆర్. మురళి, ఎం. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అతిథి బిర్యాని హౌస్ ను ప్రారంభించి మేయర్




**మహేశ్వరం నియోజకవర్గం తరంగాలు**

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని అల్మాస్ గూడా వినాయక హిల్స్ ఫేస్ 1 కాలనిలో ఆదివారం అతిథి బిర్యానీ హౌస్ ప్రారంభమైంది, ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరై అతిథి బిర్యాని హౌస్ ని ప్రారంభించి యజమాని శ్రీనివాస్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... స్పెషల్ గా ఇండియన్, చైనీస్, చికెన్ బిర్యాని, ముట్టన్ బిర్యాని, మరియు ఇతర వెరయిటీస్ ఇక్కడ లభిస్తాయని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు నవారు మల్లారెడ్డి, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామిడి కృష్ణ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, వినోద్, శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య ఆధ్వర్యంలో

## -రాజాపూర్ లో ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలు



**తరంగాలు**

నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు మల్లురవి పిలిస్తే పలికే నాయకుడనీ రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య పేర్కొన్నారు. ఎంపీ మల్లురవి జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని బుగ్గయ్య ఆధ్వర్యంలో రాజాపూర్ ముఖ్య కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గయ్య మాట్లాడుతూ నిరంతరం సమాజ సేవకై పరితపించే నేత మల్లురవి అని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కోసం రాష్ట్రంలో తనవంతు సహకారం అందించారని గుర్తు చేశారు. మల్లు రవి ఆయన కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి దశాబ్ద కాలంగా సేవలందిస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. పాలమూరు ఉమ్మడి జిల్లాలో నిఖార్సైన నాయకుడిగా ఎన్నో సేవలు అందించారని అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో రాజాపూర్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజా పాలన మరిచి - ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పార్టీలు మారతున్న ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి

## -శేరిలింగంపల్లి అసెంబ్లీ బిజెపి ఇంఛార్జి రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి తరంగాలు**

లింగంపల్లి డివిజన్, మసీద్ బండ కార్యాలయంలో ప్రజా పాలన మరిచి - ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పార్టీలు మారతున్న ఎమ్మెల్యే చేరికను నిరసిస్తూ, రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన ప్రత్రీకా సమావేశంలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి, కంటేస్టెడ్ కార్పొరేటర్లు రాధాకృష్ణ యాదవ్ , ఎల్శేశ్, జిల్లా అధికార ప్రతినిధి వేణు, వరలక్ష్మి, వినయ, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 లో టిడిపి ,బీజేపీ పొత్తులో టిడిపి నుండి గెలిచి ,టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి కోసం అని పార్టీ మారారు, ఇప్పుడు తెరాస పార్టీ బి ఫామ్ మీద గెలిచి ప్రజాపాలన మరిచి - ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, విలువలకు తిలోదకాలు ఇస్తూ టీఆర్ఎస్ పార్టీ



నమ్మకంతో 1,57,557 మంది ఓటర్లు ఏదో మంచి చేస్తారని మీకు ఓట్లు వేస్తే ప్రజల విశ్వాసాన్ని అవమానపరుస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి కోసం అని పార్టీ మారారు, గడచిన పదేళ్లలో మీరు నియోజకవర్గానికి ఏం చేసారని ప్రశ్నించారు, ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ లో సరిగా సిబ్బంది లేరు , ఏరోజైన చర్యలు తీసుకున్నారా లేక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు ఏమైనా తెచ్చారా అని ఎద్దేవా చేశారు, దాదాపుగా 10 నుంచి 20 లక్షల జనాభా కలిగిన ఈ నియోజకవర్గంలో 3 నుండి 4 హాస్పిటల్స్ ఉండాలి అని హితవు పలికారు, విద్యార్థులకు డిగ్రీ కాలేజీ లు ఏమైనా తీసుకుని వచ్చారా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ కాలేజీలు డివిజన్ కి ఒకటి ఉండాలి ఎన్ని తీసుకుని వచ్చారు, ఒక్క గ్రంథాలయం అయిన నిర్మించారా, క్రీడా కారులకు ఒక్క ప్రభుత్వ మైదానం అయిన కేటాయించారా,మహిళల కోసం ఏమైనా చేశారా,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల పెరిగి సరిపడా తరగతి గదులు లేక సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నారు, మౌలిక సదుపాయాలు కల్పనపై ఏరోజైన శ్రద్ధ చూపారా, లింగంపల్లి బ్రిడ్జి, అండర్ పాస్ , మంజీర రోడ్ ఇలా ఎన్నో పనులు నిధులు మంజూరైన ఇంతవరకు ఎందుకు పూర్తి చేయలేదు,చెరువులు సుందరీకరణ పేరుతో కబ్జాలు చేస్తుంటే ఎమ్ చేశారు, జర్నలిస్టులకు, పాత్రికేయ మిత్రులకి ఇళ్ళ స్థలాలు ఏమైనా ఇచ్చారా, టాయిలెట్ల పరిస్థితి మరీ అధ్వానం.. లక్షల లక్షలు బిల్లులు ఎరోజైన సమీక్ష నిర్వహించి పట్టించుకున్నారా అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు, పార్టీ మారాలనుకుంటే రాజీనామా చేసి మరల కాంగ్రెస్ పార్టీ బి ఫామ్ మీద ఎన్నికలకు వెళ్ళి గెలిచి వెళ్ళండి, ప్రజల తీర్పును గౌరవిస్తాం అని అన్నారు, పార్టీ మారిన ప్రతి ఒక్కరూ రాజీనామా చేసి వెళ్లాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో వెంకట స్వామి రెడ్డి , శ్రీనివాస్ యాదవ్ ,అమర్, గోపాల్ రావు, ఆకుల లక్ష్మణ్ ,రమేష్, పద్మ, పార్వతి, అనిల్, చందు, రవీందర్ నాయక్, కార్తీక్, మొదలగు వారు పాల్గొన్నారు

# సేవలో మీరే మాకు ఆదర్శం అలుపెరుగని కృషికి అరుదైన గౌరవం






## -డాక్టర్ జాల సత్యనారాయణకు గ్రీటింగ్స్ చెప్పిన ఎన్జీఓల బృందం

**హైదరాబాద్, తరంగాలు**

సేవా రంగంలో మీరే మాకు ఆదర్శం అలుపెరుగని కృషికి అరుదైన గౌరవం అంటూ జలమండలి సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డాక్టర్ జాల సత్యనారాయణ గౌరవ డాక్టరేట్ (డిగ్రీ) పట్టాను అందుకున్న సందర్భంగా వారి పర్యవేక్షణలో పనిచేస్తున్న ఎన్జీవోల బృందం వారికి పూలగుచ్చము అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేవ్స్ సంస్థ వ్యవస్థాపకులు శివరాం, పుష్పగిరి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు యాదగిరి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు అశోక్, ఏ ఆర్ డి ఎస్ వ్యవస్థాపకులు రాఘవేందర్, వేవ్స్ ప్రతినిధి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన దశాబ్ద కాలంగా జల సంరక్షణ, వన సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో తమ సంస్థలతో కలిసి అనేక కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా ముఖ్య సలహాదారుగా మమ్ము ప్రోత్సహిస్తూ సేవా కార్యక్రమాలను అవగాహన సదస్సులను విజయవంతంగా నిర్వహించుటలో ఆయన కృషి ప్రోత్సాహం వెలకట్టలేనిది అన్నారు. అలుపెరుగని ఆయన కృషికి గౌరవ డాక్టరేట్ అందుకోవటం అతిశయోక్తి కాదన్నారు. తమకు గర్వంగా సంతోషంగా ఉందన్నారు వారు ఆయురారోగ్యాలతో మరిన్ని సేవా కార్యక్రమాలలో తమతో కలిసి తమకు మార్గదర్శిగా దిశ నిర్దేశం చేస్తూ పాల్గొనాలని ఆకాంక్షిస్తూ ఎన్జీవోల బృందం ఆయనకి ఘనంగా హృదయ పూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జాల సత్యనారాయణ మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్జీఓ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. వీలైనంత వరకు సేవా, చైతన్య, అవగాహన కార్యక్రమాలలో పాల్గొనేందుకు కృషి చేస్తానన్నారు.

# బోనాలతో బయలేల్లిన ఆడపడుచులు

## -డప్పుల మోతలతో ఉగిపోయిన పోతురాజులు





**తరంగాలు పోతంగల్**

పోతంగల్ మండల కేంద్రంలోని పెద్దపోచమ్మ తల్లికి ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో బోనమేత్తుకొని బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు అమ్మవారి పాటలు పాడుకుంటూ బోనాలతో బయలుదేరినారు. వివిధ కులాల వారీగా దేవికి నైవేద్యం సమర్పించుకున్నారు. డప్పుల మోతలకు కాలుకాదుపుతూ పోతురాజులు ఉగిపోయారు. యువకుల డీజే డాన్సులు, చిన్న పిల్లల నృతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రజలందరూ పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, యువ సంఘాల సభ్యులు , ఆయా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి స్వరాజ్యం, రాఘవరెడ్డి (పి ఎస్ ఆర్) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జల్లేపల్లిలో ఉచిత వైద్య శిబిరం





**తిరుమలాయపాలెం/తరంగాలు**

తిరుమలాయపాలెం మండల పరిధిలో గల జల్లేపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా వైరల్, డెంగ్యూ, మలేరియా జ్వరాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో పొంగులేటి, స్వరాజ్యం-రాఘవరెడ్డి (పిఎస్ఆర్) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ హాస్పిటల్ సిబ్బంది జల్లేపల్లిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ కోరిక మేరకు ఉచిత వైద్య శిబిరం ఆదివారం ప్రారంభించడం జరిగింది. కొద్దిరోజులుగా జల్లేపల్లి గ్రామంలో డెంగ్యూ విష జ్వరాలతో బాధపడుతున్న గ్రామ ప్రజలకు ఉచిత వైద్యం, ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని గ్రామంలో, డప్పు చాటింపు, అంబులెన్స్ ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, షుగర్, కీళ్ల నొప్పులు, నడునొప్పులతో బాధపడుతున్న ప్రజలు ఉదయం 8 గంటల నుండే తండోపతండాలుగా వైద్యం కొరకు తరలివచ్చారు. అన్ని రకాల జ్వరాలకు వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్ రావెళ్ళ, జనరల్ మెడిసిన్ డాక్టర్ రవీంద్రనాథ్ చౌదరి, ఆర్థోపెడిక్ సర్జన్ మార్కెటింగ్ మేనేజర్ కాకర్లమూడి అనిల్, మండల ఎంపీపీ బోడ మంగీలాల్, ఏఎన్ఎం నాగమణి, ఆశా వర్కర్స్ వీరమ్మ, కవిత, గ్రామనాయకులు చిప్పరపల్లి రమేష్, గుగులోతు వీరన్న, తురక దినేష్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ దిన్నె గ్రామంలో కులమతాలకతీతంగా పీర్ల పండుగ





**నేరేడుచర్ల తరంగాలు**

నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలో శనివారం రాత్రి జరిగిన పల్లె పల్లె నా పీర్ల పండుగ అను కార్యక్రమంలో భాగంగా వందల మంది భక్తులు హిందూ , ముస్లిం సోదరీ సోదరరుల ఐక్యమత్యంతో జరిగిన ఏడవ సరిగస్తుల కార్యక్రమంలో పాల్గొని హలై దులై హసైదుల అంటూ డప్పు మేళాల మధ్య అగ్నిగుండం చుట్టూ సింధుల హలావ్ వేస్తూ సాంబ్రాణి పొగల, రంగు రంగుల శారాయుల, దట్టిలతో సైదాకు దండల భీకర వేషధారణ తో చూడటానికి ఎదురుగా కొట్టొచ్చిన విధంగా అలంకరింపబడిన పీర్లను చూసి భక్తి పరవశంతో మునిగిపోయి ఎంతో సంతోషంగా ఈ పండుగను పెంచికల్ దిన్నె గ్రామంలో ప్రతి సంవత్సరం గ్రామ ప్రజలు కులమతాలకతీతంగా జరుపుకుంటారు. ఈ పీర్ల పండుగ నిర్వాహకులు షేక్ హుస్సేన్ , షేక్ లతీఫ్ , షేక్ సైదులు , సిరికొండ నాగయ్య , సింగం సైదులు , సిరికొండ మధు , జీడిమెట్ల రాంబాబు , సిరికొండ ప్రసాద్ , షేక్ సైదా హుస్సేన్ లు.

**మొహరం(పీర్ల పండుగ) విశిష్టత.**

మొహరం పండుగ ముస్లింల పవిత్ర మాసమైన జూలై నెలలో ఈ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ ముఖ్యంగా హిజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానాన్ని స్మరించుకునే షియా ముస్లింలలో ప్రతిబింబం మరియు సంతాపం కోసం సమయం గా భావిస్తారు. ఈ ముస్లిం వీరుల స్మారకార్థం శోకసప్త హృదయాలతో జరుపుకునే కార్యక్రమమే పీర్ల పండుగ. ఈ మొహరం ముస్లింల పంచాంగరీత్య అరేబియాలో సంవత్సరం యొక్క మొదటి నెల మొహరం. ఈ మొహరం పండుగ నే పీర్ల పండుగని కూడా పిలుస్తారు. పీర్ అంటే మహాత్ములు , ధర్మ నిర్దేశకులు అని అర్థం. ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరుల ప్రతీకగా హస్తకృతి కలిగిన రూపాలను తయారు చేసి వాటిని అలంకరించి ఊరేగించి పూజించే వాటినే పీర్లు అని పిలుస్తారు. ఈ ప్రాంత ప్రజలు కులమతాలకతీతంగా ఈ పండుగ జరుపుకుంటారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి

-ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జనగాం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

-నూతన కమిటీ జిల్లా అధ్యక్షురాలుగా గంగారబోయిన జ్యోతి, కార్యదర్శిగా గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పీ. లిఖితరాణీ, వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, కోశాధికారి మల్లేశం, జాయింట్ సెక్రెటరీగా తిరుచు రజిని, ఈసీ మెంబర్ గా సి.హెచ్.అంజయ్య, చీఫ్ అడ్వైజర్ పీ.సౌజన్య, ఈసీ మెంబర్ డాక్టర్ భార్గవి,ఈసీ మెంబర్ కొండలత, ఈసీ మెంబర్ గా అంజయ్య, వీరందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..

-నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే అంతవరకు నిరంతరం పోరాటాలు

-నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలి జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా



**జనగామ తరంగాలు**

జనగాం లోని గబ్బెట గోపాల్ రెడ్డి భవన్, సిపిఐ కార్యాలయం జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక ను జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఆల్ క్యాడర్స్ సమావేశము జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని, దానికి వారి సమస్యలు సీఎం దృష్టికి వెళ్లాలని ఈ సభాముఖంగా తెలియజేశారు. జాతీయ ఆరోగ్య మీషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఉద్యోగులు అందరూ కలిసి నూతన కమిటీ జనగాం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. జనగాం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ 510 జీవోలో 4000 మందికి అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. వెంటనే దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని, ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనాలతో కూడిన సెలవులు మంజూరు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు కల్పించాలని, కనీస వేతనాలు అమలు అయ్యేటట్టు ప్రభుత్వం చేకూర్చాలని సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జాతీయ ఆరోగ్య మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగులందరిని ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ లో మాట్లాడడం జరిగింది. వారికి కనీస వేతనాలు వెంటనే ఇవ్వాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ మరియు వారి పిల్లలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వాలు చూడాలని మీటింగ్లో ప్రసంగించారు. నూతన ఎన్నికైన ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కొంద్ర లత మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ వస్తుంది ఎన్ హెచ్ ఎం లక్ష్యాలను చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంబయ్య, సి.హెచ్ నిర్మల, పద్మా, సి.హెచ్ రజిని, పీ.లిఖిత రాణి, డాక్టర్ భార్గవి, మరి పెల్లి కవిత, రజిని సౌజన్య, యాదలక్ష్మి, మల్లేశం, లక్ష్మి, జనగాం జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిమిసంహారక మందు సేవించి వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**వలిగొండ తరంగాలు**

క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని నర్సాయిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఎడవల్లి ముత్యాలు తన భార్య సంవత్సరం క్రితం అనారోగ్యంతో మరణించింది తీవ్ర మనస్తాపంతో ఉన్న అతను ఇంటికి దగ్గరలో క్రిమి సంహారకమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు గమనించి 108 కి సమాచారం అందించడంతో అంబులెన్స్ లో ప్రథమ చికిత్స చేసి భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు అని 108 సిబ్బంది తెలిపారు

# పీజీ డాక్టర్స్ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలి:

**– బి సి సెంట్రల్ కమిటీ చైర్పర్సన్ ఎం భాగ్యలక్ష్మి**



**తరంగాలు-హైదరాబాద్,**

: 2020 సంవత్సరానికి గాను పీజీ డాక్టర్స్ ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే అందివ్వాలని, ఓ బి సి సెంట్రల్ కమిటీ చైర్పర్సన్ ఎం భాగ్యలక్ష్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం రోజు పీజీ డాక్టర్స్ లతో కలిసి ఆమె బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఫీజు రియంబర్స్ మెంట్ అందక నిరుపేద పీజీ వైద్య విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రియంబర్స్మెంట్ ఇవ్వకుండా గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేసిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పీజీ డాక్టర్స్ కు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందించారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పీజీ బీసీ డాక్టర్స్ అక్షిత దాస్, వై షామిలి, అనిల్ కుమార్, ఏ రాజేష్, శ్యామ్ కుమార్ గౌడ్, మహేష్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన లక్ష్మీప్రసన్న గౌడ్



**తరంగాలు-వనస్థలిపురం,**

గీత కార్మికులు కల్లు గీసేందుకు తాటి, ఈత చెట్లెక్కి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు కాటమయ్య రక్షణ కవచం పేరుతో తెలంగాణ ప్రభుత్వం మోకులను తయారు చేయించింది. అబ్దుల్లాపూర్మెట్ మండలం లష్కర్ గూడాలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏర్పాటు చేసిన సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి గౌడ సోదరులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేశారు. ఆ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కి గౌడ్ తో కలిసి బీఎన్ రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ఆదివారం మర్యాదపూర్వంగా కలిశారు. సీఎంని శాలువాతో సత్కరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, యగ్గే మల్లేశం, ఏవీయన్ రెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజినెస్

## అప్పు చేసి ఇల్లు కొంటున్నారా..? ఈ పొరపాట్లు అస్సలు చేయకండి

సొంతిల్లు ప్రతి ఒక్కరి కల. ఎప్పుడో ఒకప్పుడు ఎక్కడో ఓ చోట.. ఎవరి బడ్జెట్‌కు అనుగుణంగా వారు సొంతిల్లు కట్టుకోవాలని కోరుకుంటారు. తమ కలల ఇంటి కోసం పైసా పైసా కూడబెడుతుంటారు. అయితే ఇంటి నిర్మాణానికి కేవలం డబ్బులు ఉంటే సరిపోదు. ఇంటి కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తేనే అనుకున్న టైంలో.. అనుకున్న బడ్జెట్‌లో ఇంటి నిర్మాణం పూర్తవుతుంది. అయితే చాలామంది సొంతింటి కలను నిజం చేసుకునే క్రమంలో హోం లోన్ తీసుకుంటారు. తొలిసారి ఇల్లు కొనుగోలు చేస్తున్నా.. ఇప్పటికే ఉన్నదాన్ని మార్చి, పెద్దది తీసుకోవాలనుకున్నా డబ్బులు కావాల్సి వస్తాయి. అయితే అప్పు చేసి ఇల్లు కొనుగోలు చేసేముందు కొన్ని విషయాలు గురించి అవగాహనా అవసరం. దాని అవేంటో ఇప్పుడు తెలుసుకుందామా. ఇంటి రుణం ఒక దీర్ఘకాలిక ఒప్పందం. దీన్ని తీర్చేందుకు కనీసం 15 నుంచి 30 ఏళ్ళ సమయం పడుతుంది. ఇంతకాలం పాటు క్రమం తప్పకుండ వాయిదాలు చెల్లిస్తూ, మరోవైపు ఇతర ఆర్థిక లక్ష్యాలకూ ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సి ఉంటుంది. దీనికి సిద్ధంగా



ఉన్నప్పుడే ఇంటి రుణం తీసుకునేందుకు ప్రయత్నించాలి. హోం లోన్ తీసుకునే ముందు ప్రస్తుత ఆర్థిక పరిశితిని అంచనా వేయడం ముఖ్యం. ప్రధానంగా మీ ఆదాయం, పొదుపు, ఇప్పటికే ఉన్న అప్పులను లెక్కించండి. మీ నెలవారీ నగదు రాకపోకలను గుర్తించండి. మీ ఆర్థిక లక్ష్యాలు, ఖర్చులపై స్పష్టమైన అవగాహనకు రావాలి. వీటన్నింటినీ లెక్కలు వేసుకున్నాకే మీ ఆర్థిక స్తోమతకు అనుగుణంగా ఇంటి కొనుగోలు బడ్జెట్‌ను నిర్ణయించుకోవాలి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఇంటి రుణ దరఖాస్తును ఆమోదించే ముందు చూసే ముఖ్యమైన విషయం.. మీ ఆదాయంలో రుణ నిష్పత్తి ఎంత అనేది. ఇది మీ ఆదాయంలో నుంచి రుణాలకు ఎంత మొత్తం చెల్లిస్తున్నారన్నది చెబుతుంది. తక్కువ నిష్పత్తి ఉంటే.. మంచి రుణగ్రహీత అని అర్థం. సాధారణంగా బ్యాంకులు ఆదాయంలో రుణాల నిష్పత్తి 35 శాతం కన్నా తక్కువ ఉన్నప్పుడు అప్పు ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తాయి. మీకు ఇతర ఆదాయాలున్నప్పుడు వాటిని తెలియజేయడం ద్వారా రుణం వచ్చే అవకాశాలు మెరుగుపరుచుకోవచ్చు. అలాగే ఇల్లు కొన్న తర్వాత ఖర్చులు ఎన్నో ఉంటాయి. ఆస్తి పన్ను, నెలవారీ నిర్వహణ రుసుములు, ఇంటి మరమ్మతులు, బిల్లులు ఇలా పలు ఖర్చులు ఉంటాయి. వీటిన్నింటికి కొంత మొత్తం విడిగా ఉండేలా చూసుకోవాలి. లేకపోతే ఆర్థికంగా చిక్కులు తప్పవు. ఇంటి కొనుగోలు కోసం ముందుగా కొంత మొత్తాన్ని డౌన్ పేమెంట్‌గా చెల్లించాల్సి వస్తుంది.

## మైండ్ బ్లోయింగ్ ఆఫర్.. రూ. 90 వేల ల్యాప్‌టాప్ కేవలం రూ. 14 వేలకే.!



ఈ మధ్యకాలంలో ప్రతీ ఒక్కరికి ల్యాప్‌టాప్‌లు చాలా అవసరం. విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు అందరికీ ల్యాప్‌టాప్‌ల ద్వారానే తమ వర్క్ పూర్తి చేసుకుంటున్నారు. ఇక కరోనా వచ్చిన దగ్గర నుంచి విద్యార్థులు ఆన్‌లైన్ క్లాసుల కోసం ల్యాప్‌టాప్‌లు వినియోగిస్తుంటే.. ఉద్యోగులు వర్క్ ఫ్రం హోంలో తమ ఆఫీస్ వర్క్ పూర్తి చేస్తున్నారు. ఇక తమ పనులు అంతా పూర్తయ్యేందుకు.. ఖరీదు ఎక్కువైనా పర్లేదు అని చెప్పి.. చాలామంది కాస్ట్లీ అయినా సరే.. మాంచి ల్యాప్‌టాప్‌లు కొంటున్నారు. మరి అలాంటివారి కోసం ఓ అద్దిరిపోయే డీల్ తీసుకొచ్చేశాం. ఈ మధ్యకాలంలో ప్రతీ ఒక్కరికి ల్యాప్‌టాప్‌లు చాలా అవసరం. విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు అందరికీ ల్యాప్‌టాప్‌ల ద్వారానే తమ వర్క్ పూర్తి చేసుకుంటున్నారు. ఇక కరోనా వచ్చిన దగ్గర నుంచి విద్యార్థులు ఆన్‌లైన్ క్లాసుల కోసం ల్యాప్‌టాప్‌లు వినియోగిస్తుంటే.. ఉద్యోగులు వర్క్ ఫ్రం హోంలో తమ ఆఫీస్ వర్క్ పూర్తి చేస్తున్నారు. ఇక తమ పనులు అంతా పూర్తయ్యేందుకు.. ఖరీదు ఎక్కువైనా పర్లేదు అని చెప్పి.. చాలామంది కాస్ట్లీ అయినా సరే.. మాంచి ల్యాప్‌టాప్‌లు కొంటున్నారు. మరి అలాంటివారి కోసం ఓ అద్దిరిపోయే డీల్ తీసుకొచ్చేశాం.

## మహిళలను మహారాణులుగా మార్చే సూత్రం ఇది పాటించి చూడండి..

మహిళలు నేడు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారు. ఉద్యోగ, వ్యాపారాలలో మగవారికి పోటీగా ముందుకు సాగుతున్నారు. నేటి పరిస్థితులు, పెరుగుతున్నఖర్చులు, పిల్లల చదువులు, నగర జీవనం తదితర కారణాలతో ఇంట్లో భార్యాభర్తలిద్దరూ పని చేయాల్సిన అవసరం ఏర్పడింది. దానికి అనుగుణంగానే మహిళలు ఆర్థిక అభ్యున్నతి వైపు అడుగులు వేస్తున్నారు.

**అభివృద్ధి కోసం..**

మహిళల ద్వారానే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి. తద్వారా సమాజం, దేశం కూడా బాగుపడుతుంది. మహిళలు ఉద్యోగం, వ్యాపారం



చేయడం ద్వారా డబ్బులు సంపాదించడంతో పాటు మరికొన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలి. తద్వారా సంపద పెరగడంతో పాటు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగకుండా ఉంటాయి. ముఖ్యంగా కింద తెలిపిన తొమ్మిది అంశాలు వారికి మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతాయి.

**ఆర్థిక విద్య..**ఆర్థిక అక్షరాస్యతను మహిళలు పెంచుకోవాలి. బడ్జెట్ ప్రణాళిక, పెట్టుబడి మార్గాలు, రుణాల నిర్వహణ వంటి వాటిపై అవగాహన పెంచుకోవాలి. ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు, వర్క్‌షాప్‌లను సందర్శించడం ద్వారా ఆర్థిక నైపుణ్యం పెరుగుతుంది.

**కెరీర్ ప్లానింగ్..**ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడానికి తోడ్పడే మరో ముఖ్యమైన అంశం కెరీర్ ప్లానింగ్. మహిళలు తమ నైపుణ్యాలు, ఆసక్తికి అనుగుణంగా కెరీర్ అవకాశాలను ఎంపిక చేసుకోవాలి. జీతం, పదోన్నతులతో పాటు నైపుణ్యాలను నిరంతరం మెరుగుపర్చుకోవాలి.

# స్పోర్ట్స్

## చెలరేగిన ముకేశ్.. ఐదో టీ20లో టీమిండియా జయభేరి

టీ20 సిరీస్ కైవసం చేసుకున్న టీమిండియా ఆఖరి మ్యాచ్‌లోనూ పంజా విసిరింది. నామమాత్రమైన ఐదో టీ20లో జింబాబ్వేపై 42 పరుగుల తేడాతో గెలుపొందింది. భారీ ఛేదనలో భారత బౌలర్ ముకేశ్ కుమార్(4/22) విజృంభణకు ఆతిథ్య జట్టు బ్యాటర్లు విలవిలలాడారు. డియాన్ మయర్స్(34), తడివనశె మరుమని (27)లు పోరాడినా మిగతా బ్యాటర్లు చేతులెత్తేయడంతో ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పించుకోలేకపోయింది. దాంతో, భారత జట్టు 4-1తో సిరీస్ కైవసం చేసుకుంది హ్యాట్రిక్ ఓటములతో జోరుమీదున్నభారత జట్టు ఐదో టీ20లోనూ జయభేరి మోగించింది. ఆతిథ్య జట్టును ఆలౌట్ చేసి పర్యటనను విజయంతో ముగించింది. 167 పరుగుల ఛేదనలో పేసర్ ముకేశ్ కుమార్ (4/22) నిప్పులు చెరగడంతో జింబాబ్వే 125 పరుగులకే ఆలౌటయ్యింది. బ్యాటుతో, బంతితో రాణించిన శివం దూబే(26, 2/25) 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', వాషింగ్టన్ సుందర్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికయ్యారు టీమిండియా నిర్దేశించిన లక్ష్య ఛేదనలో తొలి ఓవర్లోనే జింబాబ్వేకు ముకేశ్ షాక్ ఇచ్చాడు. ఓపెనర్ , వెస్లీ మధెవెరె(0)ను బౌల్డ్ చేసి



బ్రేకిచ్చాడు. ఆ తర్వాత తడివనషె మరుమని(27), బ్రియాన్ బెన్నెట్(10)లు ఆచితూచి ఆడినా.. ముకేశ్ మరో వికెట్ తీసి ఆతిథ్య జట్టును ఒత్తిడిలోకి నెట్టాడు. అనంతరం డియాన్ యెర్స్(34), సికిందర్ రజా(8)లు సైతం ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. చివర్లో ఫరాజ్ అక్రమ్(27) ధాటిగా ఆడాడు. అయితే.. ముకేశ్ తన 19వ ఓవర్లో రెండు వికెట్లు తీయడంతో జింబాబ్వే ఇన్నింగ్స్ 125 వద్ద ముగిసింది. నామమాత్రమైన ఐదో టీ20లో భారత జట్టు ఆతిథ్య జట్టుకు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. గత మ్యాచ్ హీరోలు యశస్వీ జైస్వాల్(12), శుభ్‌మన్ గిల్(13)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. సెంచరీ వీరుడు అభిషేక్ శర్మ(14) సైతం నిరాశపరిచగా 40 పరుగులకే 3 కీలక వికెట్లు పడ్డాయి. ఆ దశలో సంజూ శాంసన్ (58) పట్టుదలగా ఆడాడు. రియాన్ పరాగ్(22)తో కలిసి నాలుగో వికెట్‌కు 65 పరుగులు జోడించి జట్టు స్కోర్ 100 దాటించాడు. హాఫ్ సెంచరీ కొట్టాక భారీ షాట్ ఆడబోయి శాంసన్ ఔటైనా.. చివర్లో శివం దూబే(26 నాటౌట్) బౌండరీలతో విరుచుకుపడ్డాడు. గరవ వేసిన 19వ ఓవర్లో వరుసగా 4, 6, 4 కొట్టాడు. ఆఖరి ఓవర్లో దూబే రనౌట్ అయ్యాక రింకూ సింగ్(11 నాటౌట్) సిక్సర్, ఫోర్ బాదడంతో టీమిండియా 167 రన్స్ చేసింది. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబని రెండు వికెట్లు పడగొట్టాడు.

## పాక్ మాజీ క్రికెటర్ కన్నుమూత.. చెక్కు చెదరని రికార్డు అతడిదే.

పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బిల్లీ ఇబదుల్లా కన్నుమూశాడు. పాక్ తరఫున చెక్కు చెదరని రికార్డు నెలకొల్పిన ఈ ఆల్‌రౌండర్ 88 ఏండ్ల వయసులో తుది శ్వాస విడిచాడు. జూలై 12వ తేదీన ఆయన మరణించినట్టు పాక్ బోర్డు వెల్లడించింది. ఇబదుల్లా మరణ వార్త తెలియగానే పాక్ క్రికెట్‌లో విషాదం నెలకొంది. పీసీబీ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీతో పాటు పలువురు మాజీ క్రికెటర్లు సంతాపం తెలియజేశారు. పాకిస్థాన్ తరఫున ఇబదుల్లా 1964లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. మొదటి మ్యాచ్‌లోనే ఆస్ట్రేలియాపై శతకంతో మెరిశాడు. 330 బంతులు



ఎదుర్కొన్న ఇబదుల్లా 20 ఫోర్లతో 166 పరుగులు చేశాడు. అంతేకాదు 249 పరుగుల భాగస్వామ్యంతో రికార్డు నెలకొల్పాడు. దాంతో, ప్రపంచ క్రికెట్‌లో కొత్త తార దూసుకొచ్చాడని అనుకున్నారంతా. కానీ, ఇబదుల్లా కేవలం నాలుగు టెస్టులు మాత్రమే ఆడాడు.

**ఫస్ట్ క్లాస్‌లో 'సెంచరీ'ల మోత**

ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇబదుల్లాకు ఘనమైన రికార్డు ఉంది. ఏకంగా 22 సెంచరీలు, 82 హాఫ్ సెంచరీలు కొట్టి ఔరా అనిపించాడు. మొత్తంగా 417 మ్యాచుల్లో 27.28 సగటుతో 17,078 పరుగులు బాదేశాడు. అంతేకాదు న్యూజిలాడ్ జట్టు తరఫున కూడా ఇబదుల్లా చెలరేగిపోయాడు. ఆ తర్వాత అతడి వారసుడు కసీమ్ ఇబదుల్లా గ్లౌసెస్టర్‌షైర్ టీమ్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

## ఓటీమిండియా రాకుంటే వరల్డ్ కప్ ఆడం'.. పాకిస్థాన్ బోర్డు



వచ్చే ఏడాది పాకిస్థాన్ గడ్డపై జరగాల్సిన చాంపియన్స్ ట్రోఫీ ( Champions Trophy 2025)పై నీలినీడలు కమ్ముకున్నాయి. దాయాది దేశానికి జట్టును పంపేందుకు భారత బోర్డు సిద్ధంగా లేకపోవడంతో వేదికను తరలిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఐసీస వార్షిక సమావేశం మరో ఐదు రోజుల్లో జరుగనుంది. దాంతో, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తమ వైఖరిని మరోసారి బల్లగుద్ది చెప్పేందుకు సిద్ధమైంది. ంతేకాదు తమ దేశంలో జరుగనున్న చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ఆడకుంటే టీ20 వరల్డ్ కప్ నుంచి వైదొలగాలని పీసీబీ భావిస్తోంది. అవును 2026లో భారత్, శ్రీలంకలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న మెగా టోర్నీని బాయ్‌కాట్ చేయాలని పాక్ బోర్డు అనుకుంటోంది. జూలై 19 -22 మధ్య ఐసీసీ వార్షిక సమావేశం జరుగనుంది. ఈ సందర్భంగా చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఆడుతుందా? లేదా? అనే అంశంపై పీసీబీ పట్టుబట్టనుంది. మరోవైపు బీసీసీఐ కూడా హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహించాల్సిందిగా ఐసీసీని కోరే అవకాశముంది. షెడ్యూల్ ప్రకారం చాంపియన్స్ ట్రోఫీ 2025 హక్కులను పాక్ దక్కించుకుంది. జూలై 19 -22 మధ్య ఐసీసీ వార్షిక సమావేశం జరుగనుంది. ఈ సందర్భంగా చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఆడుతుందా? లేదా? అనే అంశంపై పీసీబీ పట్టుబట్టనుంది. మరోవైపు బీసీసీఐ కూడా హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహించాల్సిందిగా ఐసీసీని కోరే అవకాశముంది. షెడ్యూల్ ప్రకారం చాంపియన్స్ ట్రోఫీ 2025 హక్కులను పాక్ దక్కించుకుంది.

తరంగాలు
Tharangalu Daily News Paper

# క్రేజీ టాక్.. రవితేజతో ఊర్వశి రౌటేలా రొమాన్స్.. !



వాల్తేరు వీరయ్య, ఏజెంట్, బ్రో, స్కంద సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ మెరిసింది బాలీవుడ్ భామ ఊర్వశి రౌటేలా ( Urvashi Rautela . ఈ భామ తొలిసారి టాలీవుడ్ క్రేజీ ప్రాజెక్ట్ ఎన్‌బీకే 109లో తొలిసారి ఫీ మేల్ లీడ్ రోల్‌లో కూడా నటిస్తోంది. బాబీ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ సెట్స్‌పై ఉండగానే ఊర్వశి రౌటేలా తెలుగులో మరో సినిమాకు సంతకం చేసిందన్న వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ భామ కొత్త ప్రాజెక్ట్ బాబీ డైరెక్షన్‌లోనే చేయబోతుందన్న వార్త ఒకటి నెట్టింట షికారు చేస్తోంది.మాస్ మహారాజా రవితేజ ప్రజల మనిషి టైటిల్‌తో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సైన్ చేశాడని ఇప్పటికే ఓ అప్‌డేట్ తెరపైకి వచ్చిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ హై ఓల్టేజ్ ఎంటర్‌టైనర్‌లో ఇద్దరు హీరోయిన్లు ఉండనుండగా.. ఊర్వశి రౌటేలా వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతుందని ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఇక మరో భామ డింపుల్ హయతి కూడా రవితేజ పక్కన మరోసారి మెరవనుంది. లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కించనున్న ఈ మూవీ 2024 చివరలో సెట్స్‌పైకి వెళ్లనుందని తెలుస్తోంది. రవితేజ ప్రస్తుతం హరీష్ శంకర్ డైరెక్షన్‌లో మిస్టర్ బచ్చన్ జసినిమా చేస్తున్నాడు. ఆర్‌సీ 75వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన సితార్ సాంగ్ నెట్టింట మంచి స్పందన రాబట్టుకుంటోంది.

# మంచు విష్ణు కన్నప్పలో శరత్ కుమార్ పాత్ర ఇదే.. లుక్ వైరల్

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కన్నప్ప తొలి పాన్ ఇండియా సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని బాలీవుడ్ దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. కన్నప్పలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్, పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. తాజాగా మూవీ నుంచి ఈ చిత్రంలో శరత్ కుమార్ పాత్రలో నటిస్తోండగా.. ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఖడ్గాలు చేతిలో పట్టుకొని పోరుకు రెడీ అంటున్న లుక్‌లో రౌద్రరూపం చూపిస్తున్నాడు శరత్‌కుమార్. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. శివుడి ఆరాధ్య భక్తుడు కన్నప్ప ఇతిహాస ప్రయాణాన్ని చూపించబోతున్నాం. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను పొందేందుకు రెడీగా ఉండండి..అంటూ మేకర్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన చేతిలో ఖడ్గం పట్టుకొని సమరంలో ఉన్న మంచు విష్ణు కన్నప్ప పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ కన్నప్పలో శివుడిగా కనిపించబోతున్నాడు. ఈ మూవీకి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూరుస్తున్నారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు.





# కృతి, శ్రీలీల ప్లేస్‌ను కబ్జా చేస్తున్న మరో బ్యూటీ.. భాగ్యశ్రీ బోర్సే.

తెలుగు మీద మరో సెన్సేషన్ క్రియేట్ అవుతోంది. నిన్న మొన్నటి వరకు టాలీవుడ్‌లో హల్ చల్ చేసిన శ్రీలీల, కృతి శెట్టి కాస్త సైడ్ ఇవ్వటంతో ఇప్పుడు ఆ ప్లేస్ మీద కర్చీఫ్ వేస్తున్నారు ఓ నార్త్ బ్యూటీ. త్వరలో ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న ఈ బ్యూటీ.ల్లో మాత్రం సినిమాలు చేస్తున్నారు. కృతి లాగే టాలీవుడ్‌లో సెన్సేషన్ సృష్టించిన మరో బ్యూటీ శ్రీలీల. వరుస హిట్స్‌తో మంచి ఫామ్‌లో కనిపించిన ఈ బ్యూటీ తరువాత స్లో అయ్యారు. శ్రీలీల కెరీర్ స్టార్టింగ్‌లో ఒకటి రెండు సినిమాలు మాత్రమే సక్సెస్ అయ్యాయి. తరువాత వరుస ఫ్లాప్‌లతో డీలా పడిపోయారు ఈ బ్యూటీ. దీంతో వీళ్ల ప్లేస్‌ను కబ్జా చేసేందుకు మరో బ్యూటీ టాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్నారు. రవితేజ హీరోగా తెరకెక్కుతున్న మిస్టర్ బచ్చన్ సినిమాతో సౌత్ ఎంట్రీ ఇస్తున్నారు భాగ్యశ్రీ బోర్సే. సౌత్‌లో తొలి సినిమా రిలీజ్ కాకముందే భాగ్యశ్రీ ఖాతాలో మరో మూడు సినిమాలు చేరాయి. దీంతో ఈ బ్యూటీ కూడా మరో సిల్వర్ స్క్రీన్ సెన్సేషన్ అయ్యే ఛాన్స్ ఉందంటున్నారు క్రిటిక్స్. యితే భాగ్యశ్రీ అయినా ఆ ఇమేజ్‌ను కంటిన్యూ చేస్తారా.. లేక కృతి, శ్రీలీల లాగే ఫేడ్ అవుట్ అవుతారా చూడాలి.



# అంజలి ఎవరిపై ప్రతీకారం తీర్చుకోవాలో..? హాట్ టాపిక్‌గా బహిష్కరణ

ఇటీవలే గాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతో డిఫరెంట్ రోల్‌లో మెరిసింది రాజోలు సుందరి అంజలి. తెలుగు, తమిళం భాషల్లో సూపర్ ఫ్యాన్ పాలోయింగ్ ఉన్న ఈ భామ తాజాగా బహిష్కరణ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొస్తుందని తెలిసిందే. ఇటీవలే ట్రైలర్ కూడా విడుదల చేశారు మేకర్స్. మంచోడు చేసే మొదటి తప్పేంటో తెలుసా..? చెడ్డోడి చరిత్ర తెలుసుకోవడమే.. మనసే ఏమంటుందయ్యా అని అడిగితే ఇంకా కొత్త రుచులేమైనా ఉంటే బాగుంటుందనిపిస్తుంది.. అంటూ సాగే డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. బాగా నచ్చాలి.. పిచ్చి ఉండాలి రా మనిసంటే.. ప్రేయసి గురించి చెప్తుంటాడు హీరో (శ్రీ తేజ్). లోకంలో ప్రతీ యుద్ధం స్వార్థంతోనే మొదలవుతుందని విలన్ అంటున్నాడు. ఈ డబ్బు కోసమేనా ఇంకా ఇక్కడున్నావ్ అని అంజలిని అడిగితే.. ఈ డబ్బు కోసం నేనిన్ని రోజుల ఇక్కడున్నానుకుంటున్నావా..? అసలు మీ ఊళ్లో ఎలాంటి మనుషులున్నారో నీకు తెలుసా..? అని ప్రియుడిని అడుగుతుంది అంజలి. మా కాళ్ల కింద బతకడానికి మా పక్కలో నలగడానికి పుట్టినోళ్లే మీరు అంటూ సాగుతున్న సంభాషణలు సినిమా అగ్రవర్ణాలు అణగారిన వర్ణాల మీద చూపించే వివక్ష నేపథ్యంలో ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తున్నాయి. ఇంతకీ అంజలికి ఎలాంటి అన్యాయం జరిగింది.. దీనికి ఎలా ప్రతీకారం తీసుకుందనే నేపథ్యం వెబ్ సిరీస్‌లో చూపించబోతున్నట్టు తెలియజేశారు మేకర్స్. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం జీ 5లో జులై 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది బహిష్కరణ. ఈ ప్రాజెక్ట్‌ను జీ5, పిక్సల్ పిక్చర్స్ ఇండియా సంయుక్తంగా తెరకెక్కించాయి. అంజలి బోల్డ్ అవతార్‌తో సాగుతున్న ట్రైలర్ ఇంప్రెసివ్‌గా సాగుతూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**